Regd. No. H. 18.

ఏడ్ప్రతి 0–30 పై.

శుక్రవారం 6-3-70

Gear Wheels

అన్నిరకములైన క్రొత్త పండ్ల చక్రములకు పాత గేర్ల రిపేర్లకు.

భవాని ఎలక్ట్రిక్ మెకానికల్ ఇండస్ట్రియల్ వర్క్సు

(వినాయక సినిమా కాంపౌండులో)

ట్రంకురోడ్డు — నెల్లూరు

ఫోన్: 459.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 — సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి — సంచిక 10

8-8-70 ఆదివారంనుండి నెల్లూరు శ్రీలీలామహల్ లో ఉదయం ఆటతో ప్రారంభం

BANCO for a GOLD KILLER

కలర్ -- గూఢచారి చిత్రం.

మనప్రభుత్వాలు– మన సోషలిస్టురాజ్య నిర్మాణాలు

మంత్రుల ప్రవర్తన అభ్యంతరకరంగా వుందని ఇండియా హైకోర్టు న్యాయమూర్తులు తమ తీర్పుల్లో పేర్కొంటూ వుండగా, వారి మంత్రులు రాజీనామా చేయకపోవడం మన రాష్ట్రంలో కొంత కాలంనుండి పరిపాటైపోయింది.

కర్నూలు రోడ్ రవాణా జాతీయకరణ విషయంలో, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు

మా హైదరాబాదు విలేఖరి

పురస్కరించుకొని, 1964లో అప్పటి ముఖ్యమంత్రి నీలంసంజీవరెడ్డి తన పదవికి రాజీనామాచేసిన అనంతరం ఇంత వరకు మళ్లీ ఎవరూ న్యాయస్థానం తీర్పు పట్ల ఆ మాత్రం గౌరవం ప్రదర్శించిన రాజకీయ నాయకుడు మనరాష్ట్రంలో లేరు.

అంతే అలాంటి తీర్పులు లేవనికాదు. గత ఐదారు మాసాల్లో కనీసం రెండు తీర్పుల్లో న్యాయస్థానంవారు మంత్రుల చర్యలను నిర్ణయాలను గర్హిస్తూ పేర్కొన్నారు. క్రితంవారం మంత్రి చెంచురామానాయుడుగారిని గూర్చి వచ్చిన తీర్పునంగతి సరేసరి.

ఆదిలాబాదుజిల్లాకు చెందిన ఒక మాజీ జాగీర్దారుకు, ప్రభుత్వ నియమాలను, వున్నత అధికార్ల సలహాలను పూర్తిగా విస్మరించి, కనీసం / బంధనలనునరించి ముఖ్యమంత్రి సలహానైనా తీసుకోకుండా, చెంచురామానాయుడుగారు ఏదు ఎకరాల వ్యవసాయ భూమి ఇచ్చివేస్తూ వుత్తర్వు లిచ్చారు. "మంత్రిత్వఅధికారాన్ని, స్వంత ఆస్తిగా మంత్రిగారు వినియోగించారు" అని న్యాయమూర్తులు తమ తీర్పులో పేర్కొన్నారు.

ముఖ్యమంత్రిగారి దృష్టికి ఈ విషయం వచ్చినప్పుడు ఆయన బోక్యం చేసుకొని మంత్రి వుత్తర్వులను కొట్టివేశారు. ఇదొక్కటే చెప్పుకోదగ్గ ఆశాజనకమైన విషయం.

మంత్రిగారి ప్రవర్తన అనవర్థనీయంగాను, అభ్యంతరకరంగాను వుందని పలువురు ప్రముఖులు భావిస్తున్నారు. చివరికి మంత్రిగారి సహచరుల్లోకూడా ఇలాంటి భావం వుంది. కాని రాజీనామా పెట్టాలా లేదా అనేది ఆయనే నిర్ణయించుకోవాలి మేమేమీ చెప్పగలం అంటున్నారు.

ఒకవేళ నాయుడుగారిచేత రాజీనామా పెట్టిస్తే, ఆయన ఫిడిరేట్ లో చేరిపోతారేమోనన్న భయంకూడా అధికారకాంగ్రెసు నాయకత్వంలో నెలకొనివున్నది. అలాంటివారు ఏ పార్టీలోనూ లేరా. మర్యాదకరం కాదని వీరు తలంచకపోవడం విచారకరం.

బీహారులో సింధికేటు కాంగ్రెస్ నాయకులందరి ప్రవర్తన దోషయుక్తంగాను అవినీతికరంగాను వుందని వెంకట్రామయ్యార్ గారు తీర్పుచెప్పారు. బీహార్ నాయకుల నేరాలాంటిదే నాయుడుగారి నేరంకూడా.

ఈ విషయమై త్వరలో రాష్ట్ర శాసన

—కొరవ 5 వ పేజీలో

మీ అభిమాన

మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు

అప్రూవ్డ్ రిటైల్ క్లాత్ షో రూము

ట్రంకురోడ్డు (ఫోన్ : 990) నెల్లూరు.

మీ అభిరుచులకు, క్రొత్త డిజైనులకు ఎల్లప్పుడు ఆహ్వానితులు.

నెల్లూరు పట్టణములో మిల్లువారిచే అనుమతి పొందిన ఏకైకషాపు.

మీ సహృదయ సహకారములతో

అనుమతి పొందిన

మీ అభిమాన

తెండెపు బ్రదర్స్.

తాళ్లపాళెం హంతకుల కోసం పోలీస్ గాలింపు

50 మందికి నగ్జలైట్లు బెదరింపు జాబులు వ్రాశారా?

26 తేది రాత్రి కావలితాలూకా తాళ్లపాళెంలో శ్రీ పుచ్చలపల్లి వెంకటరామరెడ్డిని నగ్జలైట్లు కసాయితనంగా హత్య చేసి, నగనట్రా దోచుకపోయిన సంఘటనలో, ఇంతవరకు అరెస్టులేమీ జరగనట్లు తెలుస్తున్నది. ఎస్. పి. కావలిలోనే మకాంవేసి వున్నారు. ప్రత్యేక పోలీసు దళము, పోలీస్ అధికారులు అనేకమంది తాళ్ళపాళెంలో వున్నారు. డి. ఐ. జి. శ్రీ ఆనందరాంవచ్చి పోయారు; నగ్జలైట్ వుద్యమాలు–వ్యూహం వ్యవహారాలలో అనుభవజ్ఞుడైన డి. ఐ. జి. (సి. ఐ. డి) శ్రీ ఎం. వి నారాయణస్వామికూడా వచ్చివున్నారు.

తాళ్ళపాళెం దారుణోదంతం తర్వాత పోలీస్ రెండు సమస్యలను ఎదుర్కోవలసి వస్తున్నట్లుంది. ఈ దాడిలో పాల్గొన్న వారిని పట్టుకోవడం, రెండోదాడి ఎక్కడా జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవటం. ఈ రెండు బాధ్యతలతో పోలీస్ నిద్రాహారాలుమాని పనిచేస్తున్నట్లున్నది. తాళ్ళపాళెం దాడిలో 22 మంది పాల్గొని వుండవచ్చునని వూహించబడుతున్నది. ఈ 22 మందిలో ఎంతమంది స్థానికులు, ఎంతమంది బయటివారు అనేది ఒకప్రశ్న. ఆ గ్రామస్తులు కొందరున్నారనేది గట్టిగా తేలిపోయినట్లుంది; వాళ్ళసంఖ్య బహుశా 5–10 మధ్య వుండవచ్చునని వూహ. తక్కిన వారిలో కావలి తాలూకాకు సంబంధించినవారు, జిల్లాలోని ఇతర ప్రాంతాలవారు వుండవచ్చునని కూడా వూహ. బయటి జిల్లాలనుండికూడా ఎవరైనా వచ్చివుంటారా? శ్రీకాకుళం యూనిట్ నుండి కూడా ఎవరైనా వచ్చివుంటారా? వీటికి మనకు సమాధానాలు దొరకటంలేదు. పోలీస్ చాలవరకు సమాచారం సేకరించగలిగినట్లుంది; ఎవరెవరు పాల్గొన్నదికూడా పేర్లు సంపాదించగలిగినట్లుంది; వారిని పట్టుకోవడమే ఇక జరగవలసినదని. పోలీస్ ఆ కార్యక్రమంలో గాఢంగా నిమగ్నమైనట్లు తోస్తుంది. అందులో విజయవంతం కావచ్చుననే విశ్వాస వాతావరణం కూడా ద్యోతకమవుతున్నది. కాని పోలీస్ ఏ సమంత సమాచారాన్నికూడా వెల్లడించటంలేదు. అడిగినదానికి సమాధానంచెప్పే స్థితికూడా ఆ అధికార్లలో కనపించదు. వారి దృష్టి, వారి ధ్యానము అంతా ఏకరంగా లగ్నమైవుంది.

తాళ్లపాళెం దాడిలో శ్రీకాకుళంవారెవరైనా పాల్గొన్నారాలేదా అనేదానికి వూహాగానాలుతప్ప ఆధారాలులేవు. కాని శ్రీకాకుళం నాయకుడొకరువచ్చి, తాళ్లపాళెం హత్యాకాండను అర్గనైజ్ చేసి పోయివుండవచ్చునని వూహిస్తున్నారు. ఆ గ్రామంలో వినబడుతున్నదానినిబట్టి; వెంకటరామరెడ్డి ఇంటిని నగ్జలైట్లు ముట్టడించినపుడు, గ్రామస్తులు గుమిగూడి వారిమీద తిరగబడకుండా వున్నపుడు, ఈ దాడిలో పాల్గొన్నవారిలో ఒకరు గేటువద్దకువచ్చి ఒక చిన్న వుపన్యాసం చేశాడు, అతని మాటలు సర్కారువారి మాటలుగా వుండినాయని అన్నారు. దీనినిబట్టి ఈదాడిలో బయటిజిల్లాలవారుకూడా పాల్గొన్నారనేది ధృవపడుతుంది.

వెంకటరామరెడ్డిగారి హత్య, వారింటి దోపిడి ఇప్పుడు జరాక్షసకోణంలో జరుగుతుందనేది అనుకోకపోయినా; ఆయనమీద నగ్జలైట్లు కన్ను వున్నదనేది అనూహితమైనదిగా కనబడలేదు. వెంకట

మా విలేఖరి

రామరెడ్డికి పూర్తి వ్యతిరేకత వుంది; ముఖ్యంగా హరిజనుల్లో తీవ్రమైన వ్యతిరేకతే వున్నట్లుంది. అమధ్య హరిజనుల ధాన్యం దొంగరవాణాచేస్తుంటే, ఈయన అక్షేపించాడని, ఫిర్యాదుచేశాడని, వెంకటరామరెడ్డిని దారిలో అడ్డగించి ఏదో అవమానం చేయాలనే ప్రయత్నం జరిగిందని, కాని అప్పుడుతప్పించుకున్నాడని తెలుస్తున్నది. ఈ ప్రయత్నంలో


—కొరవ 5 వ పేజీలో

రెండవకారు రైతులకు

శుభవార్త

మద్రాసు ఫర్టిలైజర్స్‌వారి

ఎం. ఎఫ్. బ్రాండ్ ఎన్. పి. కె.



15 : 15 : 15

14 : 28 : 14

12 : 24 : 12

కాంప్లెక్స్ ఎరువులువాడి, పుష్కలమైన పంటలు, అధిక లాభాలు పొందండి.

ఎమ్. ఎఫ్ ఎరువులు వాడవలసిన విధములు

పైరురకములు	వాడవలసిన ఎం. ఎఫ్ ఎరువులు	ఎ. 1-కి కావలసినది కిలోలలో	వాడు విధానము
1. ఐ. ఆర్. 8 జయ పద్మ	15–15–15	200	నారునాటేందుకుముందుగా వాడండి
	యూరియా	25	నారునాటిన 25 దినములతర్వాత
	యూరియా	25	నారునాటిన 50 దినములతర్వాత
2. హంస	14–28–14	100	నారునాటేందుకుముందుగా వాడండి
	యూరియా	50	నారునాటిన 30 దినములతర్వాత
3. దొంగనె అర్లు సన్నొల్లనె అర్లు ఎర్రశేనరి తెల్లశేనరి కో. 29.	14–28–14	85	నారు నాటేందుకుముందుగావాడండి
	లేక		
	12–24–12	100	

మీ సమీపమందలి 'షా వాలెస్' డీలర్లవద్ద కావలసిన ఎరువులు తీసుకొనండి.

వివరాలకు వ్రాయండి:

మద్రాసు ఫర్టిలైజర్స్ లిమిటెడ్,

రీజనల్ ఆఫీసు, 9-బి మునియప్పరోడ్డు,

మద్రాసు-10.

Statement about ownership and other particulars about Newspaper
THE ZAMIN RYOT
(Telugu Weekly)
NELLORE (A. P.)
(Form IV)
(See Rule 8)

1. Place of Publication: 170, Thipparajuvari St., Nellore (A. P.).
2. Periodicity of Publication: Weekly (Every Friday)
3. Printer's Name, Nationality & Address: N. Sree Ramamurthy, Indian, 170, Thipparajuvari St., Nellore.
4. Publisher's Name: Nationality & Adderss: N. Sree Ramamurthy, Indian, 170. Thipparajuvari St. Nellore.
5. Editor's Name, Nationality & Adderss: N. Sree Ramamurthy, Indian, 170. Thipparajuvari St. Nellore.
6. Names and Addresses of individuals who own the Newspaper: Zamin Ryot (Trust) Committee Consisting of five members.

1. Sree Marupuru Pitchi Reddy, President, Zamin Ryot Blgs, Nellore.
2. Sree Thoopili Partha-Sarathy, Secretary, Zamin Ryot Buildings, Nellore.

Members.

3. Sri N. Sree Ramamurthy, Zamin Ryot Buildings, Nellore.
4. Sri P. V. Ramana Reddy, Advocate, Kasturi Devi Nagar, Nellore.
5. Sri Yeddula Venkata Reddy, Kundam P. O., Naidupeta S. O. Nellore District.

I. N. Sree Ramamurthy, hereby declare that the particulars given above are ture to the best of my knowledge and belief.

—N. Sree Ramamurthy, Publisher.

యేలూరు 1–వ అడిషనల్ మున్సఫ్ మేజిస్ట్రేటు కోర్టులో

O. S. 141/67 E. P. 166/69

మైలవరపు సత్యనారాయణ, ఏలూరు. .... — వాది.

మొంతేపల్లి వెంకాయమ్మ ఇ. డి. ఎం. సి. మండే. డి. .... — ప్రతివాది.

యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి పై కోర్టువారి యెదుట 2-4-70 ఉదయం 10 గంటల లగాయతు వేలం వేయబడును. కావలసినవారు పాడుకోవచ్చును.

షెడ్యూల్ :– పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు తాలూకా వొట్లూరు గ్రామంలోని వ్యతివాది స్వాధీన హక్కు భుక్తంలో వున్న జిరాయితీ పొలంభూమి సర్వే నెం 46/2 య 0-55 సెంట్లు పూరా. 22 వ తే. దీ. 18 వ దీ. భూమి వేలం జరపబడును.

వాది కిమ్మతు : రు 600-00
అమీనా కిమ్మతు : రు 1500-00

—ముదుంబై నరసింహాచార్యులు, వాదితరపు అడ్వొకేటు.

జమీన్‌రైతు

శ్రీ సౌమ్య మాఘ బహుళ చతుర్థి శుక్రవారం 6-3-1970

సోషలిజం బడ్జెటు

శ్రీమతి ఇందిరాగాంధీ ఆర్థిక మంత్రిగా తన ప్రథమ బడ్జెటును ప్రవేశ పెట్టింది. పత్రికలవారు వ్యాఖ్యానించి నట్లు, ఇందిరాగాంధీ తన సోషలిజం ప్రథమ వాయిదాను వంటకాన్ని వండి పెట్టింది. సంపన్నులమీద పన్నులు దండించి పేదవారి నెత్తినా పన్నుల భారాన్ని దింపింది. సమాన న్యాయ సూత్రాన్ని పాటించానని అంటుంది.

కేంద్ర ప్రభుత్వ బడ్జెటు చూసిన వ్యాడు సంపన్నుల మీద పన్నులు అధికం చేసినందుకు సంతోషించాలో, లేక మధ్య తరగతి వారి మీద పన్నులు విధించి నందుకు విచారించవలెనో తోచటంలేదు. తమకు ఏ విధంగానూ లాభదాయకం కాని సోషలిజం పేద – మధ్యతరగతి వారికి సంతోషదాయకం కాదు. సంప న్నులమీద పన్నులు ఏ పటమే అయితే సామాన్య ప్రజలకు వారిగేదేమీలేదు; బడ్జెటువల్ల, ప్రభుత్వ విధానాలవల్ల వీరి మనిషి జీవితం ఎంత తేలికకాగలిగితే అది సంతోషించదగివుంటుంది. ఇంది రమ్మ బడ్జెటులో అదేమీ కనపడదు.

170 కోట్ల రూపాయల ఆదాయాన్ని చ్చే కొత్త పన్నులు విధించబడినాయి. ఈ 170 కోట్లలో 135 కోట్లు పరోక్ష పన్నులు, 35 కోట్లు ప్రత్యక్ష పన్నులు. పరోక్ష పన్నులంటే ఆఖరికి పేద మొదలు పైవారివరకు భరించవలసినవి. ఇదికాక 225 కోట్ల లోటును భర్తీచేయకుండా వదలివేయడం జరిగింది అంటే ఆమేరకు నోట్లు అచ్చు వేయబడుతా యన్నమాట. ఈ పన్నులు ఈ లోటు అంతా కలిసే సామాన్యుని జీవనవ్యయం మరింత పెరిగిపోతుంది. ఇప్పటికే అందుబాటు కాకుండావున్న జీవితావసర వస్తువుల ధరలు మరీమరి పెరిగిపోయే ప్రమాదం వుంది. సంపన్నులమీద అదనపు పన్నులు విధిస్తే, వాళ్ల ఆదాయాలు తగ్గుతాయి; అంతవరకే వాళ్ల బాధ. కాని కొత్త పన్నులవల్ల, ఇతర కారణాలవల్ల వస్తువుల ధరలు పెరిగిపోతే పేద–మధ్యతరగతివారి జీవితాలు జరగవు. అందువల్లే సంపన్నులమీద పన్నులు పెంచిన సంతోషం మధ్యతరగతివారిలో కన బడదు.

చక్కెర, టీ, సిగరెట్లు, పెట్రోలు, రబ్బరు–మనియార్డర్లు పత్రికాపాలారేట్లు, టెలిఫోన్ చార్జీలు, టెర్లిన్ గుడ్డలు, అనేక రసాలు– ఇత్యాదుల మీద పన్నులు పెంచబడినాయి. వాటిలు గిట్టులలో తరిగే అర్థం సామాన్యులకులేదని, ఇంటో అప్పు మాత్రమే వారి రాతకు ఈ బడ్జెటు కాటుతున్నది. టీ అనేది సంఘంలో అట్టడుగున వున్న వారికి అత్యవసర మైనది; చక్కెర వాడని మనిషి ఉనాడులేడు. తపాలారేట్లు, టెలిఫోన్ చార్జీల పెంపకంకూడా సామాన్యుని మీద దెబ్బే. టెర్లిన్ ఈనాడు మధ్యతరగతి వారి గుడ్డ. కూలివాడు సైతం వేసు కుంటున్నాడు. పొదుపుకోసం అది ధరి స్తున్నాడు. అనేక ఖరీదైన టెర్లిన్ ఇప్పుడు మరీ ఖరీదు కాబోతుంది. వీటి న్నిటిమీద పన్నులు పెంచకుండావుంటే ఇందిరమ్మ సోషలిజం తీపి సామాన్యు నికి కొంతైనా తెలిసేది. ఇప్పుడు అది చేదుగా తయారైంది.

ఇది సోషలిస్టు బడ్జెటుకావచ్చు; కాని సామాన్యునికి సంతోషాన్ని, వెసలు బాటును కల్గిస్తున్న బడ్జెటు కాదని మాత్రం చెప్పవలసివస్తుంది.

—

ఈ వారం విశేషాలు

సామాన్యుడి ఫ్యామిలీబడ్జెటు

ఇందిరమ్మ బడ్జెటు సామాన్యుడి ఫ్యామిలీ బడ్జెటును తల్లక్రిందులు చేసింది. నందాగారి రైల్వే బడ్జెటుతో రైలుచార్జీలు పెరిగినట్లు గానే ఇందిరమ్మ అసలు బడ్జెటులో పెట్రోలుపై విధించిన పన్నువల్ల లీటరు పెట్రోలు ఖరీదు 1–14 వుండింది ఇప్పుడు 1–27 కు పెరిగిపోవడంతో ఆ మేరకు బస్సుచార్జీలు, టాక్సీచార్జీలు పెరుగుతాయి.

చక్కెరపై డ్యూటీ దాదాపు 15 శాతం హెచ్చించడంవల్ల కిలో చక్కెరరేటు 20 పైసలు దాకా పెరిగింది. టీ, కాఫీలపై పరోక్షపు పన్నులు పెంచడంవల్ల వాటి ధరలుకూడా పెరిగి తీరుతాయి. కిరోసిన్ కూడా కిలో 2, 4 పైసలు పెరిగింది. సిగరెట్లుపైకూడా ఇందిరమ్మ పన్నులు దంచింది. బ్రిక్లిపాకెట్ 5 పైసలెక్కువైంది. చార్మినార్ 5 పైసలు పెరిగింది. పోస్టల్‌చార్జీలు, రిజిష్ట్రేషన్, మనియార్డర్ ఫీజులు, గ్రీటింగ్స్, టెలిఫోన్‌కాల్స్ వీటి ఖరీదుకూడా పెరిగింది. సోడా వుప్పు కిలోకు 10 పైసలు పెరిగింది. ఇంకా వివిధ వస్తువులపై సుంకాలు పెరగడం వల్ల సామాన్యుడి కుటుంబ బడ్జెటు తిన్ తారుమారుతుంది 150 రూపాయల జీతగాడికి ఈ బడ్జెటు దెబ్బతో ఇప్పుడు 15–20 రూపాయలదాకా లోటు కలిగే ప్రమాదం ఏర్పడి 170 రూపాయలదాకా కావల్సి వస్తుంది.

నగరాల్లో ఐదు లక్షల రూపాయలకు మించిన భవనాలు, భూములపై అయిదు శాతం పన్ను విధిస్తారట. ఏగడ 4 వేల నుండి 4 వేల 8 వందల రూపాయల ఆదాయంగలవారిపై ఆధారపడే పిల్లల, ఇతర కుటుంబసభ్యుల ప్రాతిపదికపై



సామాన్యునికి చేదుగావున్న సోషలిస్టు బడ్జెటు!

విధించే ఆదాయపు పన్నును ఇప్పుడు రద్దు చేసి 5 వేల ఆదాయం వున్నవారు ఇన్‌కమ్ టాక్సు చెల్లించనవసరంలేదన్నది ఇంది రమ్మ. వివాహితులైనవారికి 5 వేల పరిమితి వరకు పన్ను వుండదు.

ఇప్పుడు పార్లమెంటు సభ్యులకు రోజు భత్యం 31 నుండి 51 రూపాయలకు పెరగడంతో పార్లమెంటు వ్యయ పద్దుల క్రిందా అప్పు బడ్జెటులో దాదాపు నాలుగుకోట్లు చూపబడింది. అది దాదాపు ప్రివీ పర్సుల క్రింద చెల్లించే మొత్తానికి సరిసమానమన్నమాట. అంటే పాత రాజ పాలకుల స్థానే మళ్ళీ అంతటి కొత్త రాజ్య పాలకులు తయారయ్యారన్నమాట.

నరసాపురం సబు కోర్టులో

E. P. No. 133 of 1969. O. S. No. 6 of 1968.

యం. వి. యస్. యస్. ప్రసాదరావు — డిక్రీహోల్డరు.

(1) ఓసూరి దేవేంద్రఫణికర్ (2) యీ. రాధాఫణికర్ - (మైనరు గార్డియన్) పూతూరి నరసింహరాజు — జెడ్జిమెంటు డెట్టర్.

ఈ నెంబరులో దిగువ తెలుపబడిన స్థిరాస్థి 8 4-70 తేది పగలు 11 గంటల లగాయతు సదరు కోర్టువారి వలన యాలము వేయబడును. గాన కావలసినవారు పాడుకోవచ్చునని ఇందుమూలముగా ప్రచురణ చేయడమైనది.

ఆస్తి వివరము:–

పశ్చిమ గోదావరిజిల్లా, నరసాపురం తాలూకా, నరసాపురం సబు రి. లో చేరిన, నరసాపురం గ్రామ మునిసిపాలిటీ పరిధిలో హక్కుగల యాలము కావలసిన స్థిరాస్తి వివరము:– (1) జిరాయితీ మెరక రీ సర్వే నె 88/4 రు య 13-67 టులో య 3-14 టు 1-21-65 (2) డిటో డిటో నె 88/5 రు య 20–05 టులో య 2-67 టు 1–7–70. 1, 2 అయిటములకు హద్దులు:– [తూ] ఓసూరి వెంకటస్వామి నాయుడుగారిభూమి [ద] సర్కారుపుంత [ప] ఓసూరి సత్యనారాయణమూర్తిగారి భూమి [ఉ] అనుమతీభూమి (3) జి. మెరక నె 94 రు య 22-90 టులో తూర్పు వాటాగచేరిన మధ్య వాటా భూమికి హద్దులు:– [తూ] వశిష్టగోదావరినది [ద] ఓసూరి సత్యనారాయణమూర్తిగారి వాటా [ప] సర్కారుపుంత [ఉ] ఓసూరి వెంకటస్వామి నాయుడుగారి భూమి యీ మధ్య య 6–08 సెంట్లు 2-45-22⅓ (4) జి. పల్లం నె 88/4 రులో య 0-37 టు 0-14-92⅔ (5) డిటో డిటో నె 88/8 రులో య 0-08 టు 0–1–21. 4, 5 అయిటములకు హద్దులు:– [తూ] ఓసూరి గంగాధర్ సోదరునిభూమి [ద] కాలువ [ద-ఉ] ఓసూరి గంగాధర్ సోదరునిభూమి (6) జి. పల్లం నె 67/1 రు పూ య 1-36 టు 0. 54-85 (7) డిటో డిటో నె 67/3 రు డిటో య 0–82 టు 0–33–08 (8) డిటో డిటో నె 67/4 రు డిటో య 3-22 సెంట్లు, 1–29–88 (9) డిటో డిటో నె 69/6 రు డిటో య 0–46 సెంట్లు 0–18–55 (10) యీనాం మెరక నె 68/11 రు య 1-42 టులో వుత్తరం వైపు భూమికి హద్దులు:– [తూ] పై అయిటంభూమి [ద-ప] యిద్దరి వెంకటస్వామినాయుడు [ఉ] సల్ల సూర్యారావుభూమి. ఈమధ్య య 1-00 టు 0–40–33 (11) జి. పల్లం నె 88/4 రు య 5-80 సెంట్లు. 2–33–94. వెరశి:– య 24–95 సెంట్లు భూమిన్ని, సదరు భూములలో వున్న కొబ్బరి, మామిడి, నిమ్మ వగైరా వావాబి చెట్లు వగైరా ఫలవృక్షములున్నూ, యింకా సదరు భూములలో వున్న సర్వీతోఖనసాతోను దిగువ తాలూకు అనర్హిపాత్ర సహితం అమీనా కిమ్మతు రూ. 34 886/- లు.

తనఖా బాకీ కోసం డిక్రీహోల్డరు కిమ్మతు రూ. 400/- లు.

—కూరెళ్ళ సీతారామశాస్త్రి, బి. హెచ్., అడ్వకేటు.

జనవాణి

మా జిల్లా

గిద్దలూరు, మార్కాపురం ప్రాంతీయు లమైన మాకు కొత్త ఒంగోలు జిల్లా ఏర్పాటు పెద్దగా ఇష్టమైనదేమీ కాదు. మా ప్రదేశం మొత్తంమీద మెట్టప్రాంతం. వర్షాలువుండి లేక నానా యాతనలు పడ్డాము, కరువు లతో కటకటలాడాము, మాకు నీటివసతి ఏర్పాటుకల్గాలేదు. ఇంతకాలం అహో రాత్రులు దిన మేము ఇప్పుడి కొత్త జిల్లా ఏర్పాటుతో మాకేదో వొరగుతుందని ఆశలు పెట్టుకోవడం అవివేకమే అవుతుంది. శ్రీశైలం, మహానంది, నల్లమలవంటి స్థలా లకు ఇక మేము దూరమవుతాము. ఇంత కాలం దగ్గరుండి మేము సాధించిందేదీ ఏమిలేదు.

ఇప్పుడు ముద్దుకట్టు మూడుప్రాంతాలు కొత్తజిల్లాలో కలిసాయి మమ్మిక నాయ కులు పిడతల రంగారెడ్డి, రొండా నారప రెడ్డి, చెంచు రామానాయుడుగారలు మూడు ప్రాంతాల్లా నిలబడివున్నారు. ఈ మగ్గురునాయకవర్గాల విద్వేషాలు రేపుకో కుండా యీ కొత్తజిల్లా అభివృద్ధికి తోడ్పడ తారా అనేది వేచిచూడవలసివుంది. రాయల సీమ నుంచి వేరు పడ్డాము. కొత్త విధులు దొరికే ఆశలూలేవు. కొత్తజిల్లాలో చేరామనే ఆనందమూ లేదు. కర్నూలు జిల్లాకు గుడ్‌బై చెప్పాకొంటూ కొత్తజిల్లా లోకి నీరసంగా వెళ్తున్నాము.

మొట్టుపల్లి —భట్టరు సుబ్రహ్మణ్యం (గిద్దలూరు తా.)

కనిగిరి–బద్వేలు రోడ్డు

కనిగిరి బద్వేలు రోడ్డు 21 మైలునుండి 32 మైలులోపల 8 వాగులున్నాయి పామూరు చెరువుతెగి పిచ్చిగుండి బస్సుల రాకపోకలకు పెద్ద ఇబ్బందికరమైంది. ఎన్నిసార్లు కంట్రాక్టర్లకిచ్చి బాగుచేయిం చారోకానీ ఇదిమాత్రం అటనేవుంది. అటకే ఉప్పువాగు, ఇనకవాగు, ఉల్లిపివాగు వగైరా బోట్ల రాకపోకలకు ఎంతో అంత రాయమై చెప్పరానిచిక్కేది. ఆ వాగుల వద్ద పునరోడ్డు కొట్టుకపోయి బస్సులు గాని ఇతర వాహనాలుకాని వేరుగా పోలేక ఎన్నిసార్లు ఎంత ఇబ్బందిపడ్డది అన వర్ణనా తీతమే. సింగరాయకొండమీదుగా తిప్పక పోయిన రోజులూవున్నాయి. ఈ ఎండా కాలంలోనైనా వీటిని బాగుచేసి చక్క దిద్దడం జరుగుతుందని ఆశించవచ్చా? పామూరు —రాజు

శ్రీశ్రీ - వానమామలై - అగస్త్యరాజుగారలకు సన్మానాలు

కవిత్రయ జయంతులు

"నేడు మళ్లీ నన్నయముందునాటి అవ్యవస్థ మనలను ఎదుర్కొంటున్నది" - తిమ్మావజ్ఝల కోదండరామయ్య

వర్తమాన సమాజం అర్థ ర్యాన ఈ సంవత్సరం కవిత్రయ జయంతులు మొన్న 28, 1 తేదీల్లో జరిగాయి. ఒక్కొక్క కవికి ఒంటి నూట పదహార్లు చొప్పున (232 రూపాయలు చొప్పున) శ్రీ తిక్క వరపు రామరెడ్డిగారు ఏర్పాటు చేసిన నగదు బహుమతులు - తెలంగాణా కవి శ్రీ వానమామలై వరదాచార్యులు, శ్రీశ్రీ, ఉదయగిరి తాలూకా చెమూరు ప్రాంతీయుడుగా ప్రఖ్యాతులైన శ్రీ అగస్త్యరాజు సుబ్బరాయుడుగారలు స్వీకరించారు. ముగ్గురూ మూడు ప్రాంతాలవారు సన్మాన గ్రహీతలుగా రావడం 'హాలికుడు' మ. శో. రె. గారన్నట్టు రాష్ట్రస్థాయిన పాటించబోవు వాస్తవమైన నేషనల్ ఇంటెగ్రేషన్'. ఈ కవుల్లోనూ ముగ్గురూ మూడురకాల భిన్న తరగతులకు భిన్న రీతులకు చెందినవారు. 'నన్నయ కవిత్వం నుండి నక్సలైట్ కవిత్వందాకా' అని శ్రీశ్రీ అన్నట్టుగా- వారిరు (అగస్త్యరాజువారు) పూర్తిగా సంప్రదాయవాదులైతే, వానమామలై వరదాచార్యులుగారు సమద్బుద్ధి కల్గిన నవీనులుగా పేర్కొనవచ్చు; ఇక మూడవవారు పూర్తిగా ఆధునికులు.

ఒక సంప్రదాయ పండితుడన్నాడు గదా- దాదాపు యాభైయేళ్లనుండి అవిచ్ఛిన్నంగా మహాకవిపంక్తులను సన్మానిస్తూ వస్తున్న ఈ కవిత్రయ సన్మాన వేదికపై ఆ తరాలానికి శ్రీశ్రీ వంటి అరా

మా విలేఖరి

చక కవిని ఈ సత్కారాల్లోచేర్చి అపవిత్రం చేసారుగదా- అన్నాడు. ఇది ఎంతో సాహిత్యదృష్టితో అవివేకంతో కూడిన మాట, అర్థంలేని మాట.

ఒక రేడియో నాటికలో- ఈ కొత్త కవుల్లో అంతటి మహాకవులుంటారా?- అని ప్రశ్నపోతున్న వారికి తుదితో- అంటే మహాకవులే ఈ కొత్త కవుల్లో ఒక్కడే మహాకవి అతడిపేరు శ్రీశ్రీ- అని కవి సమ్మిట్ అంతటివారు వివరించుకోవల్సి వచ్చింది. ఆధునిక కవులకు మళ్లీ నవ మహాభారతంవంటి 'మహాప్రస్థాన' కావ్య కర్త అయిన శ్రీశ్రీని సంప్రదాయమర్యాదలతోనూ దిరాకరించలేదు. వ్యక్తిగా, శక్తిగా ఆయన ఎన్ని తీర్మానికీర్తులకు, అపవాదులకు లోనుగావచ్చినా శ్రీశ్రీ కవితా ప్రాభవ విన్యాసం చెరగని దీప్తరగనిది. పై సంప్రదాయ పండితుడు చెప్పినట్టు శ్రీశ్రీని వెలివేయడమనేది సాహిత్యంలో కేవలం పార్టీ ద్వేషాలకు గీటురాయి అవుతుంది. కవిత్రయ వేదిక ఆ సంకుచితమైన సారస్వతపార్టీ దృక్పథానికి అతీతంగా వుండటం ఆరోగ్య ప్రదమనిపించుకుంటుంది.

కాళోజీ అన్నట్టు- "నీవు నిషేధించిన కైతలు గుబాళిస్తున్నప్పుడు నీవుకూడ పారేసిననీటిల కంపు మానెయ్యవు"- అని నరిపెట్టుకోవల్సిన కవి శేఖరుడు శ్రీశ్రీగారు. ఈ గొడవ మానేసి కవిత్రయ జయంతి విశేషాలకు వస్తాం.

తొలిరోజు నన్నయ జయంతిసభకు తిరుపతి విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో రీడరు, రేవు ఏప్రెల్‌నుండి మధురై ఒక్క

— కొరవ 8 వ పేజీలో

ఒంగోలు జిల్లా రాజకీయాలు

జి. ప. ఛేర్మెన్ ఎవరు? వూహాగానాలు, ప్రశ్నలు

కొత్తజిల్లా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికోసం పైకి చెప్పే మాట అయినా; అసలు పరమోద్దేశ్యం కొత్త పదవులు, కొత్త ప్రాధాన్యతలకోసమేగదా! అన్ని జిల్లాల్లో కేవలం వర్గాలేవుంటాయి. వర్గాలవరంగానే పోరాటం జరుగుతుంది. కాని ఒంగోలు

పరిశీలకుడు

జిల్లాది ప్రత్యేకపరిస్థితిగా వుండబోతుంది. ఎందువల్లనంటే, ఈ జిల్లా మూడు జిల్లాలతో ఏర్పడింది. ఒకరినంగతి ఒకరికి తెలియదు; ఒకర్నొకరు అర్థంచేసుకోలేదు; ఒకరి నాయకత్వం లేదు అంతా కొత్త సంబంధాలు, కొత్తస్నేహితులు, కొత్తసమ స్యలతో కొంతకాలం గందరగోళంగా వుండబోతుంది; తప్పదు.

కొత్తజిల్లా ఏర్పాటైనట్లు ప్రకటన జరిగిందేగాని; ఇంకా పూర్తిగా ఏర్పడలేదు. కలెక్టరు నియామకం విషయంలో తప్ప తక్కిన అన్ని విషయాల్లో ఏ జిల్లాభాగాలు ఇంకా ఆ జిల్లాల్లోనే వున్నాయి కాని మే 24 నుండి పంచాయతీ ఎన్నికలు జరగతాయని ప్రభుత్వం ప్రకటించిన నప్పటినుండి, ఒంగోలులో రాజకీయ సంచలనమాత్రం కొంత గోచరిస్తున్నది కాబోయే జి. ప. ఛేర్మెన్ ఎవరు అనే వూహాగానాలు, గుసగుసలు వినబడుతున్నాయి. దినదినంకాదు, రోజురోజుకు ఎక్కువవుతున్నాయికూడా. ఈ సందర్భంలో దర్శి మాజీ శాసనసభ్యుడు శ్రీ దిరిశాల వెంకటరమణారెడ్డిగారి పేరు చాల బలమైన వర్గాలనుండి వినబడుతున్నది. దీనికాధారమేమిటో, అందులో ఎంతనిజముందో విమోకాని; వదంతులుమాత్రం తీవ్రంగానే వున్నాయి.

కొరవ 7 వ పేజీలో



కావలి మునిసిపాలిటీ

⊕ శ్మశానవాటికలో పేదవారి కాపురం- చెట్టుపుట్టలేని అడవిని ఇవ్వడానికి ఏళ్లూపూళ్లూ జరుపుతున్న ప్రభుత్వం

⊕ ఆదాయం 4 లక్షలు-అభివృద్ధికార్యాలకు 75 వేలు-తక్కింది జీతాలకు!

⊕ రోలర్‌లేక రోడ్డుపని ఆగిపోయింది! మంత్రి సంజీవరెడ్డిగారి సన్మాన సభలో ఛేర్మెన్ రామమూర్తి ఘోష

శ్రీ ఆనం సంజీవరెడ్డి మంత్రియై ఏడుసంవత్సరాలైంది. ఈలోగా కావలికి ఎన్నోసార్లు పోయారు; ఎన్నో సన్మానాలను పొందారు. శ్రీ టి. రామమూర్తిగారి కావలి మునిసిపాలిటీకి ఆయనకు పౌరసన్మానం జరపుదామనే సంకల్పం ఇన్నినెలలనుండి కలుగలేదు; ఇప్పుడే వున్నట్లుండి కలిగింది. కలిగిందిగాబట్టి వెంటనే సన్మానం జరిపేశారు. కొత్తసంబంధంగాబట్టి దాన ఘనంగానే జరిపారు

కావలి మునిసిపాలిటీ కార్యక్రమానికి ఈ విలేఖరి ఎప్పుడూ పోలేదు మొన్న 1 తేదీ జరుగావడం తటస్థించింది. మునిసిపల్ కార్యాలయావరణంలో విశాలమైన ఈ సన్మానసభ నేత్రపర్వంగా వుంది. వృక్షాల పరిసరాల్లో వుండే అందం, మానవకల్పిత శృంగారాలలో లేదు. పచ్చనిచెట్లు ఎత్తయిన వేదిక, వెన్నెల వెదజల్లే విద్యుద్దీపాలు, పుర ప్రముఖులు హాజరు- చాల నీటిగా వుండిన సన్మానసభ

శ్రీ మానె సుబ్రహ్మణ్యంగారు మంత్రిని తరలించి పెద్దలను వేదిక మీదకు ఆహ్వానించారు. వైస్‌ఛేర్మెన్ శ్రీ దక్కా సత్యనారాయణగుప్త సన్మానపత్రం చదివారు. దాని పౌరసన్మానపత్రం అన్నారుకాని; అది నిజంగా కావలి పౌరులను వేధిస్తున్న సమస్యల పత్రం. తర్వాత ఛేర్మెన్ రామమూర్తిగారు దీర్ఘోపన్యాసం చేశారు. సమస్యల తీవ్రత, వాటిని సదస్సుల హృదయాలకు తాకేటట్లు చెప్పగలిగిన నిర్భయాత్మకతో కూడిన ఆయన మాటలతీరు,

—కొరవ 7 వ పేజీలో

లాభదాయకం, ఆధునాతనం అయిన చిన్నతరహా కుటీరపరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి

కొద్దిపెట్టుబడితో పూర్తి కాలికంగాగాని, సహాయపరిశ్రమగాగాని, లఘుపరిశ్రమ ప్రారంభించదలచుకున్నవారు 'ఆధునాతన కుటీరపరిశ్రమలు' అను తెలుగు గ్రంథాన్ని (2-వ ముద్రణ) చదవాలి. లాభదాయకమైన లఘుపరిశ్రమల ముడిపదార్థాలు దొరకుచోట్లు యంత్రాలను వాయిదాలపద్ధతిని తెప్పించుకోవడం, లఘుపరిశ్రమకు ప్రభుత్వసహాయం వగైరా ఎన్నో విషయాలు దీనిలో వున్నాయి 960 పుటలు, 850 బొమ్మలు గల బైండ్ ప్రతి ధర రు. 16-50. తపాలాఖర్చు రు. 2/- ఇతర భాషలు ఇంగ్లీషు మరాఠీ రు. 16-50. హిందీ తమిళం రు. 16/-

COTTAGE INDUSTRY (ZWN-12). P. B. 1262,
Near Red Fort, Subhash Marg. DELHI-6, Telephone: 262835.




గమనిక

నగరంలో డూప్లికేట్ బీడీలు కనబడుటచే బీడీ అభిమానులు గణేష్ బీడీ లేబిల్లును గుర్తించ ప్రార్థన.

ఏజంటు: బాషు అండ్ కో
వేలూరు. N. A.
పో. బా. నె 23. ఫోన్: 617

సూపర్ ఎండ్రిన్ 25%

మా నాగలి  మార్కు

సూపర్ ఎండ్రిన్‌ను ప్రవేశపెడుతున్నామని కర్షకకోటికి తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.

సూపర్ ఎండ్రిన్ 25% మామూలు ఎండ్రిన్ కంటే అత్యంత శక్తివంతమైనది, ప్రయోజనకరమైనది.

వరి, మిరప, పొగాకు, ప్రత్తి, చెరకు వగైరా పైర్లకు వచ్చు అన్ని తెగుళ్లను ఈ సూపర్ ఎండ్రిన్ సమూలంగా నిరోధించగలుగుతుంది

వెంటనే వాడండి — ఫలితాన్ని పొందండి.

ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్స్ (ప్ర) లిమిటెడ్.,
నెల్లూరు-2.

గీతా మెడికల్స్

(DAY and NIGHT SERVICE)

చెంచురామానాయుడు బిల్డింగ్సు — నెల్లూరు.

పగలు - రాత్రి అన్ని వేళలా మీకు కావలసిన అన్ని మందులు సరస మైన ధరలకు లభించు ఏకైక మందులషాపు.

ఎన్. వీరాస్వామి (మేనేజింగ్ పార్టనరు)

శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయ జీర్ణోద్ధరణనిధి

తుమ్మగుంట.

దాతలు తమ విరాళములను ధన, ధాన్య, వస్తురూపములలో నొసంగి పై కార్యక్రమము విజయవంతము చేయ ప్రార్థన. మీరుచేయుసహాయము ఈ క్రింది అడ్రసుకుపంపి తగు రశీదు పొందగోరుచున్నాము.

కోశాధికారి (జీర్ణోద్ధరణనిధి), తుమ్మగుంట పోస్టు.

కోవూరు తాలూకా — నెల్లూరుజిల్లా.

వేలము అండ్ టెండరు నోటీసు

Rc. నె 47/70. 1-3-1970 తేది.

1970-వ సంవత్సరం మార్చినెల 12 తేది గురువారం పగలు 10 గంటలకు కావలి తాలూకా దొనకొండ (R. S.) గ్రామ పంచాయతీ ఆఫీసు వద్ద ఆ పంచాయతీ కార్యనిర్వాహణోద్యోగిగారిచేగాని, వారి లిఖిత పూర్వకమైన అధికారము పొందినవారిచేగాని ఈ దిగువ చూపబడిన రుసుములు/ఫీజులు వసూలుహక్కును బహిరంగవేలము జరుపబడును.

ఈ క్రింది వస్తువుల సప్లయిచేయుటకు, మైనరుపైరా చేయుటకు సీల్డు టెండరు 12-3-70 తేది పై స్థలములోనే సాయంకాలం 4 గంటల వరకు పై అధికారిగారికి అందుకొనబడి హాజరైనవారి యెదుట అదేరోజు సాయంత్రము 4-15 గంటలకు తెరువబడును. తదితర వివరములు ఆఫీసు పనిచేయుకాలమందు తెలుసుకొనవచ్చును.

బహిరంగ వేలములు:—

	ప్రథమ పాట రావలు.
(1) బస్సుస్టాండు - బండ్లగేటు రుసుములు 1970-71 సం॥ లలో వసూలు చేసుకొనుహక్కు.	రూ. 100/-
(2) మార్కెట్టుఫీజు వసూలు చేసుకొనుహక్కు 1970-71 సం॥	రూ. 50/-
(3) పాత న్యూస్‌పేపర్లు వేలము	రూ. 10/-
(4) కంపోస్టు యెరువు వేలము	రూ. 5/-

సీల్డు టెండర్లు:—

(1) 1970-71 సం॥ లలో దొనకొండ (R. S.) పంచాయతీ యేరియాలో వీధి కిరసనాయిలు దీపములు వెలిగించుటకు	రూ. (1) 25/- రూ. (2) 25/- రూ. (3) 100/-
(1) కొరావుపాం (2) యర్రంపాలెం (3) దొనకొండ (R. S.)	
(2) ఫిలిప్సు 250 V X 40 W పిన్‌టైపు బల్బులు (200) సప్లయి చేయుట	రూ. 20/-

—పి. రామారావు.

కార్యనిర్వాహణోద్యోగి. దొనకొండ (R. S.) గ్రామపంచాయతీ ఆఫీసు.

నారు దొరకును

పచ్చి నెంబరునారు కావలసినవారు నా వద్ద దొరకును - నెరోజులనారు. యు 0-50 సెంట్లకు పోసియున్నది. ఒకసారి చూచి ధర ఏర్పాటుచేసుకోవచ్చును

అడ్రసు:—

చింతాల బుజ్జయ్య,

(నెల్లూరు బస్‌స్టాండు)

కావలి.

సాలూరు డిస్ట్రిక్టు మున్సబు మేజిస్ట్రేటువారి కోర్టులో

S. C. 41/66. O. E. P. 183/68.

ఉంపసల్లి రామునాయుడు—డి. హో. గంగధొర వల్సగంగయ్య Died after Decree గంగధొర వల్సపేరమ్మ వగైరాలు —Origional 1st JD LRs.

శ్రీకాకుళంజిల్లా, సాలూరు సబ్ డి॥ సాలూరుతాలూకా, పెదపూటగర్ల గ్రామంలో గంగధొరవల్స రేటు గంగయ్య (1st JD) గార్కి దిగుయపుహక్కు అను భవములకలిగి అతని అనంతరం అతని మొత్తం వార్సులు అయిన 2 to 10 LR JDs స్వార్జితానుభవంతో యున్న టువంటిన్ని నె 141 రు దాఖలా యినాం పట్టాదారుకు S No. 35/2 గలిగి సాలీనా శ్రీ గవర్నమెంటువారికి రూ. 17-40 లు శిస్తు చెల్లుచున్న టువంటిన్ని సుమారు య 1-74 సెంట్లు అనగా 0-70 హెక్టర్ విస్తీర్ణం గలిగినటువంటిన్ని పల్లంభూములకు హద్దులు:- [తూ] మానాపురం కృష్ణ పాత్రుడు వగైరాలు తాలూ పల్లం భూములు [ద] నీరుపారేబాటి [ప] మానాపురం కృష్ణపాత్రుడుగారి తాలూ బందమడిగట్టు [ఉ] ఇప్పిలి చిన్నమ్మడుగారి తాలూ అంటు మామిడి తోటగట్టు. పై హద్దుల మధ్యస్త మైన స్థిరాస్తి పల్లంభూములు పై కోర్టులో 16-3-1970 తేది ఉ 11 గం. లనుండి సా. 5 గం. వరకూ వేలము యిస్తిహారు షరతులకు లోబడి వేలం కాబడును. గాన వలయువారు పాడుకొన వలసినదిగా యీ ప్రకటన చేయుడమైనది.

డిక్రీహోల్డరుకిమ్మతు రు. 848/- లు అమీనా కిమ్మతు రు. 1740/- లు

—గొర్లె ముత్యాలునాయుడు, డిక్రీహోల్డరు అడ్వకేటు.

నెల్లూరు చిట్టచివర్లు

విమర్శకుడు

రంగనాథస్వామి ఆలయం-కొన్ని ప్రశ్నలు

13 తేదీ సంచికలో రంగనాథస్వామి ఆలయం పాలకవర్గ సభ్యులపక్షంగా రథం శీర్ణావస్థలో వుందనీ, బాగుచేయడానికి 25 వేలైనా కావల్సివుంటుందనీ; రేపు మార్చిలో రథోత్సవం జరుగుతుందో లేదో సంశయంగావుందనీ; స్వామివారి రథం జీర్ణోద్ధారణ నిధికి విరాళాలివ్వవలసిందిగా- విడుదలచేసిన విజ్ఞాపనను పురస్కరించు కొని పాఠకులు పంపిన వ్యాసానికం పరిశీలనార్హంగా వుంది.

రథోత్సవానికి ప్రత్యేకంగా మంచి ఆదాయంవచ్చే వాళ్ళ గతి ఎందోమెటు వుందిగదా. దాని 'బ్యాలెన్సుషీటు' సెప్టెంబరులో ముందు వివరించాలిగదా?

దేవాలయానికి కొలెకంత స్థిరాస్తి వుంది. 850 ఎకరాల భూవసతి, బంగారం, వెండిరూపేణాయేకాక నగదు రూపంలో కూడా మంచి ఆస్తివుంది. శాశ్వతాదాయాలు భూములఅమ్మకంమీదవచ్చిన! ఖర్చులు పోగా దోమాగి ఇంకా తేలకుండా వాలగిర్లు; సోతా వనసోటలో, ఒంగోలులో కొన్ని కొట్లు వున్నాయి. వీటిమీద వచ్చేఆదాయం స్వల్పమైందేమీకాదు. అంతేకాదు ఇటీవలకొంత కాలంగా ప్రత్యంవచ్చే యాత్రికులనుంచి, వాళ్ళిచ్చే విరాళాలు, కానుకలు కూడా కావచ్చు.

ఇదిగాక తేకమాన్యాధికారి దేవాలయాలు ఎదురుగా కొన్ని స్థలాలున్నాయి. ఇక వివిధ వుత్సవాలకు వుభయకర్త లున్నారు. ఇంకా ఎన్నో ఎందోమెట్లు ఎన్నో వాటికి ప్రత్యేకించబడినవివున్నాయి.

ఈ రథోద్ధరణకుగాను ప్రాకారంలో మూడు నెలనుండి పెట్టబడివుండి హుండీ ఈనెల రెండోవారంలో దొంగతనం పోయింది. అక్కార్ సన్నిధిలో వెండిబట్ట రూడా వాళ్ళ లంటివచ్చే పోయింది. ఇంకా బిల్లుదొ గతవాలు పోలేదు.

ఇవన్నీ ఇక్కడపెట్టుకొని కొలెట్టుకొని జీర్ణోద్ధరణకు విరాళాలకోసం తయారు కావడం భావ్యమా? అని అడుగుతున్నారు భక్తులు. అతను లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలోవలసింది దేవాలయాధికారులు.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు సంతపేట బ్రాహ్మణవీధి, వార్డు నె 11/170 రు 70 అంకణముల స్థలము లో సుమారు 30 అంకణములు పెంకు, మిద్దెకట్టుబడులలో కరెంటు నీటివసతులు కలవు సందిచ్చదేశము—సంబంధించగలవు

వివరములకు:—

మెంటా మోహనరావు

11/182, బ్రాహ్మణవీధి,

(పోస్టాఫీసు ప్రక్కన)

సంతపేట—నెల్లూరు

స్టేట్ బ్యాంకు— లారీలు, బస్సులు

లారీ, బస్సు, టాక్సీలు కొనుక్కునేందుకు కూడా నెల్లూరు స్టేట్ బ్యాంకువారు (శ్రీ విశ్వనాథన్ బ్రాంచి) ముందుకొచ్చి ఋణాలు ఇస్తున్నారు. మొన్న ఆంధ్ర కోనకుబల్ ఫేమ్ శ్రీ టి. వి. కె. రెడ్డి-రిటైర్డ్ వల్వరైతింగమిల్సుకు కొత్త పార్టీ లారీ కొనుక్కునేందుకు 40 వేల రూపాయలు అప్పు ఇచ్చారు. ఐయిటి 1½, 2 రూపాయల వడ్డీ చెల్లించవలసిన బ్యాంకివారి 8% వడ్డీకో లారీ దొరికినందుకు మహదానందంతో మొన్న ప్రారంభోత్సవ సూచకంగా టి. వి. కె. రెడ్డి బ్యాంకు ఆవరణంలో చిన్న టీపార్టీ ఇచ్చారు.

యుఎం.ఎస్ వారికి కూడా కొత్త నెల్లూరు-తిరుపతి బస్సుకు స్టేట్ బ్యాంకువారు ఋణం మంజూరు చేసారట. అదీ ఇంకో పక్షంరోజుల్లో రోడ్డుమీద తిరుగుతుంది

కరణం పద్మానాయుడు కాలధర్మం

ఆత్మకూరు తాలూకా నాగుల వెల్లటూరు వాస్తవ్యులు శ్రీ కరణం పద్మానాయుడు తన 96వ ఏట మొన్న 15 తేది కాలధర్మం చెందారు.

నాయుడుగారు జిల్లాకాంగ్రెస్ లో గుర్తింపువున్న వ్యక్తి తాలూకా కాంగ్రెస్‌వారు; 1921 లో ప్రధమంగా జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం ఏర్పాటు జరిగింది. వీరి అధ్యక్షతన, వీరి వూళ్ళో జరిగిన సమావేశంలోనే. తర్వాత పద్మానాయుడుగారు జస్టిస్ పార్టీ అభిమాని అయ్యారు; శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి అనుచరుడుగా వుండినారు. శి. వ సభ్యుడుగా కూడా పనిచేశారు. గంభీరమైన విగ్రహం; అందమైన మీసపుకట్టు- దనిపోయేంతకు పుష్పాహంగా తిరగగలిగిన ఆదృష్టవంతుడు శ్రీ పద్మనాయుడు.

అట్లనే మగ్గంయుద్ నెల్లూరు ఇంజనీర్లు-మహ్మద్ ముఖ్తర్‌ఖాన్, జి సుబ్బారావు, పి. మోహనము శిరలకల్పి నెల్లూరు దర్గామిట్ట ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో స్థాపించనున్న ఆటోమొబైల్ స్పేర్‌పార్ట్సు, వట్లు, బోల్టులుచేసే ఫ్యాక్టరీకి 2, 3 లక్షల రూపాయల ఋణం మంజూరదశలో వుంది. ఏమైతు శ్రీ విశ్వనాథ హయాంలో నెల్లూరు పారిశ్రామిక రంగం క్రమంగా వృద్ధి అవుతుంది.

ముగ్గురుకు జీవితఖైదు

ఆత్మకూరుతాలూకా రామస్వామిపల్లి వాసి పిర్వపాటి శేషురెడ్డి పాతనాపురం వాసి సానా మాకొండయ్య యిల్లును కోర్టు అమీనా ద్వారా స్వాధీనం చేసుకున్నందుకు క్రోధంతో—సానా మాకొండయ్య, ఆయన కొడుకు కొండయ్య, మేనల్లుడు శేర్ల కొండయ్యలు కల్పి శేషురెడ్డిని కత్తితో పొడిచి చంపిన నేరానికి జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ కె వెంకటరంగయ్య నేరారించి మైముగ్గురుకు యావజ్జీవ జైలు శిక్ష విధిస్తూ 3 తేది తీర్పుచెప్పారు.

ప్రాసిక్యూషన్ పక్షంగా కొండా రామచంద్రారెడ్డి, పి. వెంకటరత్నం ముద్దాయిల పక్షంగా అనంతరామయ్యగారలు వాదించారు.

అమలాపురం ప్రిన్సిపల్ డి॥ ము॥ కోర్టులో

E. P. 84 of 69 O. S. 122 of 66

శ్రీ రాజా దంతులూరి బుద్ధి వెంకటరాజగోపాల సుబ్రహ్మణ్యరాజా —వాది.

మోకా శ్రీరామ్మన్న —ప్రతివాది.

ఈ నెంబరు వాదికి ప్రతివాదివల్ల రావలసిన యీ తనఖా డిక్రీ షెడ్యూలు దాఖలా దిగువ తెల్పిన స్థిరాస్తి పైకోర్టువారివలన 16-3-70 తేది ఉదయం 11 గంటలు లగాయతు వేలం వేయబడును.

-: షెడ్యూలు :-

తూర్పుగోదావరిజిల్లా అమలాపురం సబ్‌రిజిస్ట్రారులో చేరిన వన్నెలగుప్త గ్రామంతాలూకు 1. బిరాయిలీపల్లం రిసను సర్వే నె 1055/3 రు పూరా య 2-96 టులో [ద] య 1-06 టు 4289-67 చ. మీ. కు హద్దులు: [తూ] గారపాటి పేరాజుగారి భూమి [ప] పంటకాలవ [ఉ] యీ నెంబరులో అకుల నారాయణమూర్తిగారి భూమి [ద] డిటో డిటో.

2 డిటో డిటో నె 1056/1 రు పూరా య 6-72 టులో [ఉ] వైపు ఎ 0-44 టు 1780-62 చ మీ.కు హద్దులు:[తూ] గారపాటి పేరాజుగారి భూమి [ద] డిటో డిటో [ప] డిటో డిటో [వు] అకుల నారాయణ మూర్తి. గారపాటి పేరాజుగార్ల భూమి పెరశి య 1-50 టు భూమిన్ని యిందలి నానావృక్షములున్నవి.

—కూచిమంచి వెంకటరత్నం, డిక్రీహోల్డరు అడ్వకేటు.



డాక్టరు మోహనరావు కుమారుడు శ్రీ ప్రభాకరరావు; గూడూరు మైకా డిప్టీకలెక్టరు శ్రీ పి వి. సుబ్బానాయుడు కుమార్తె సౌభాగ్యవతి హైమవతి 16 తేది పెండ్లిచేసుకొన్న ఈ దంపతులు 26 తేది అమెరికాకు బయలుదేరి పోయారు.

తల్లపాళెం

(మొదటిపేజీ తరువాయి)

రాగయ్యఅనే హరిజనుడు వుండేవాట. అతను నక్సలైటు. అప్పటినుండి అంతు లేదట. శంకరరెడ్డి పుల్లారెడ్డిఅనే మరో ఇద్దరు నక్సలైట్లుకూడా అజ్ఞాతంలోకి పోయారట. వెంకటరామరెడ్డికి అగస్టులో ఒకటి, సెప్టెంబరులో మరొకటి నక్సలైట్లనుండి బెదరింపు ఉత్తరాలు వచ్చాయట. సెప్టెంబరు 30 తేదీలోగా తలమట్టిప్రాంతం ఉద్యోగాలను హెచ్చరించారట. వెంకటరామరెడ్డి - తన నక్సలైట్లు పెట్టినట్లు లేదు; వాటిని పత్రికలకు వెల్లడించారు. ఆ తరువాత మళ్ళీ - దాడి జరిగేవరకూ పోలీసులవిదారణకు పోయినప్పుడుకూడా. వెంకటరామ రెడ్డి వాటినంతటినీ తీవ్రంగా తీసుకోవడం వినలేదట. నిరంతరం లేదనా దంగకూడా అనలేదు. ఫిబ్రవరి 16 తేదీ తర్వాత వెంకటరామరెడ్డిని చంపేస్తారనే వదంతులు ఆ గ్రామంలో వ్యాపించాయట. ఆ గ్రామ మునసబు ఈ వదంతులను గూర్చి పోలీసులకు రిపోర్టు చేశారని; ఈ విషయమై పోలీసు అధికార్లు విచారణకు పోయినప్పుడు కూడా వెంకటరామరెడ్డి అది ఎవ్వరూ పుంచేసేలే అనే తేలిక భావాన్ని వ్యక్తం చేశారని; ఆ పోలీసు అధికార్లు గ్రామంలో విచారణ జరిపి వచ్చేశారని తెలుస్తున్నది. వీటన్నిటినిబట్టి, వెంకటరామరెడ్డి హత్యా ప్రయత్నం ఆకస్మికమైనది కాదని తేలుతుంది. ఇంతటి దురంతాన్ని అయన కాని, అధికార్లు కాని పసికట్టగలిగినట్లు లేదు.

దాడి జరిగినరోజు ముందురోజు కూడా కొందరు వ్యక్తులు ఏదోపూళ్లోచేరి పనులు చేయించుకొని, భోజనాలు చేసినట్లుకూడా చెప్తారు. మన్నెగిన్నె, వంది గుంట గ్రామాలలో ఇవి జరిగిదని వదంతి. వెంకటరామరెడ్డి 25 తేదీ పుదయం మద్రాసు సమీపం పల్లవరంనుంచి 26 సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చాడట. అంటే ఈ నక్సలైట్ గ్యాంగు అయన రాక కోసం, అవకాశంకోసం ఆ పరిసరాల్లోనే పుండి పొంచి చూస్తుండినదన్న మాట.

ఈ సందర్భంలో ఇంకో వర్తమానం కూడా తెలుస్తుంది. వెంకటరామరెడ్డికి వ్రాసిన సమయంలోనే జిల్లాలో మరికొందరికి కూడా నక్సలైట్లు బెదరింపు లేఖలు వ్రాశారట. ఈ విధంగా మొత్తం 60 మందికి వ్రాసివుండవచ్చు నంటారు. ఇందులో కొందరు ఈ లేఖలను పోలీసు దృష్టికి తెచ్చారు; కొందరు గుట్టుగా వుండిపోయారు. అప్పుడు గుట్టుగా వుండినవారందరూ ఇప్పుడు వెల్లడిస్తున్నట్లు తెలుస్తున్నది. హెచ్చరికలందుకొన్న వారి విషయంలో పోలీసు జాగ్రత్తతో నుంచున్నది తగిన రక్షణ ఏర్పాటు చేసింది. మొదట ఎవరూ ఈ లేఖలకు పెద్ద విలువిచ్చినట్లు కనబడదు. ఇప్పుడు లేఖలు వ్రాసినవారిలో మొట్టమొదటగా వెంకటరామరెడ్డి విషయంలో దురాగతం జరిగినదికాబట్టి తక్కినలేఖల విషయాన్ని కూడా తోసిపేయడానికి వీలు లేకుండా పోతున్నది. నక్సలైట్లదాడి తల్లపాళెంలో ప్రారంభమవుతుందనికూడా ఎవ్వరూ పూహించలేదు. అది ఇంకోచోట వుండ వచ్చునని పూహించబడుతుండినది. కాని తల్లపాళెంలో అన్ని అనుకూలాలు కలసి వచ్చాయేమో. అక్కడే ప్రారంభమైనది. సమంటకు అఖండం గడువు గడువడం దిన నక్సలైట్లు పిలుపు నిచ్చిన అఖరువరకు తమ కార్యకలాపాలు ప్రారంభించకపోవడానికి మధ్యలో కొందరు నక్సలైట్ నాయకులు అరెస్టు కావింపబడడమే కారణమంటారు. లేకుంటే ఏదిసెంబరులోనో తల్లపాళెం కాకుంటే ఇంకోచోటైనా హత్యా దోపిడి జరిగివుండేదేమోనంటారు.

కందుకూరు, కావలి, కోవూరు, నెల్లూరుతాలూకాలలో నక్సలైట్లవున్నది. ఈతాలూకాల్లోని ముఖ్యమైన వ్యక్తులల్లో ఇరవైనాలుగుగంటలు పోలీసు సహాయం ఏర్పాటుచేయలేనట్లు తెలుస్తున్నది. ఇతర భద్రతాచర్యలు కూడా తీసుకొంటున్నది. కాని వ్యక్తిగతంగాని సామూహికంగాని రక్షణ ఇవ్వడమనేది అసాధ్యమైనపని. విశాఖ జిల్లాగ్రామంలో న్యాయంగా రక్షణ దళాలు ఏర్పడి, రక్షణకు పూనుకోవడం అవసరము. పోలీసు భావిస్తున్నది ఇటువంటి దళాలు-పోలీసు సహాకరించి వెనుకేస్తే నక్సలైట్లను నివారించడం, ఎదిరించడం సులభమనేది స్పష్టమైన విషయం. తల్లపాళెం సంఘటనతర్వాత జిల్లా యావత్తు అట్టుడికినట్టు పుడికిపోతున్నది. పెద్దరైతులేకాదు, ధనవంతులేకాదు-వ్యక్తి ఒక్కరు భయపడిపోతున్నారు. వణికి పోతున్నారు. అసలికి తల్లపాళెం ఇంత యంత్రాంగంతో మీదపడ్డి తంలేదు. దీనిముందు అన్ని విషయాలు మరుగైపోయాయి. ఎక్కడచూచినా ఇదే ప్రస్తావన. ఎక్కడ విన్నా ఇదేమాట. ప్రతిఒక్కరిలో అందో ళన, ఆవేదన, కలవరం గోచరిస్తాయి. కాని భయపడి లాభంలేదు. ఇకముందు ఈభయానికి ఆస్కారం లేకుండాచూచు కోవడం అవసరం. వత్తులోవున్న రైతాంగం మేలుకోవడం, ఎక్కడికక్కడ సంఘటితమై రక్షణచర్యలకు పూనుకోవడం, పోలీసుతో అన్నివిధాల సహకరించడం అవసరమని జిల్లా భావిస్తున్నారు. ప్రభుత్వమో, పోలీసో తమను రక్షిస్తుందని భావించడం పొరపాటని హెచ్చరిస్తున్నారు.

పెద్ద రైతులైనవారిమీద ఎక్కువ బాధ్యతలున్నవని, వాళ్ళు అందరికంటే ముందు కళ్ళు తెరవవలసివున్నదని కొందరు హెచ్చరిక చేస్తున్నారు. అనైక్యత, అసంతృప్తి వున్న గ్రామాలు నక్సలైట్లకు అనుకూల ప్రదేశాలు. స్పర్థ, ద్వేషాలు వాని ఒక్కం కావడం; పేద సాద అదరాభిమానాలు పొందుటకు ప్రయత్నించడం అవసరమని ఈ పెద్దలు హితవు చెప్తున్నారు. దీనిని ముఖ్యంగా గమనించడం, అనుసరించడం అవసరం.

ఇక 26 రాత్రి హత్యోదంతానికి సంబంధించి తెలిసిన కొన్ని వివరాలు—

ఈ దాడిలో 22 మంది పాల్గొన్నారని చెప్తున్నారు. ఈ నక్సలైట్ గుంపు తమపని పూర్తిచేసుకొని తిరిగి పోయేటప్పుడు దాటుమాటునవుండి గ్రామస్తులెవరో లెక్కపెట్టారంటారు. ఈ హత్య, దోపిడి ఇరవై నిమిషాల్లో జరిగిపోయాయి. వూహా కొన్ని నగలన్నీ ఒక గొడ్డలి, వరో ఆయుధం, రక్తసిక్తమైన బొట్టల తామ అక్కడే వదలేసిపోవడం ఈ హడావిడికి నిదర్శనమంటున్నారు. ఈ దాడిలో కత్తులు, గొడ్డళ్ళు, బరిసెలు తప్ప తుపాకులు వుపయోగించలేదు. అడవారివద్ద అమర్యాదకరంగా ప్రవర్తించలేదు. 50 వేలు విలువచేసే నగలు తప్ప; డబ్బుగాని, ప్రోనోట్లుగాని ఏమీ పోలేదట.

మిద్దెమీద నగలు దోచుకున్న గదిలో నక్సలైట్లు వదలివెళ్ళిన ఆయుధం కొత్తగా వుంది; సినిమాలో చూచే ఆయుధంలాగా వుంది. వెంకటరామరెడ్డిని హత్యచేసిన తర్వాత నే ఇంట్లో ప్రవేశించి దోపిడి సాగించినట్లు మెట్లమీదవున్న రక్తపు మరకలు, నెత్తురులో తడిసిన బొట్టలు, రక్తంలో మునిగిన ఆయుధం తెల్పుతాయి. నక్సలైట్లు హత్య-దోపిడి చేస్తున్నప్పుడే వందమంది గ్రామస్తులు అక్కడచేరారట; అరిచారట; ఎవరో ఒకరు గోడకూడా ఎక్కి, వారిమీద ప్రాంకరించబోయాడటకాని అంతలేక, సాహసించలేకపోయారట. అప్పుడే నక్సలైట్లలో ఒకరు వుపన్యాసం యిచ్చాడం, చేతిబాంబు ప్రేల్చడం జరిగిందట. నక్సలైట్ బృందం వెంకటరామరెడ్డి ఇంటివెనుకభాగంనుండే ప్రవేశించి, అదారినే తిరిగిపోయారట. వారు తల్లి చిన్న పుద్దెలవల్లి హాజీళ్యంద్యారెడ్డి కుటుంబీకులు తర్వాతివంతు తమదిగా

వుంటుందని భయపడి ఇల్లువదలిపోయి ఎక్కడో దాగుకున్నారట. హైదరాబాదునుండి పోలీసుపక్కలు రాగలవని సా . అన్యమైపోయిన రాకనుం ఆంతగా పుపయోగపడదని తెలిసి

ఈదాడి జరిగిన రాత్రి 12 గంటల మధ్య జరిగితే కావలికిపోయి రిపోర్టుచేయడానికి ఫోన్కి వైర్లెస్ సౌకర్యంగాని లేదట. ఉదయం 5-15 గంటలకు గాని పోలీసులకు రిపోర్టు అయినట్లుంది.

హైదరాబాదు

(మొదటిపేజీ తరువాయి)

సభలో చర్చ రానున్నది దీని ఫలితమెల్లా వుంటుందో చూడాలి.

తిమ్మారెడ్డిగారి ఎరువుల సంభవి కిద్దెలుగూర్చి చర్చకురాని శాసనసభా సమావేశమంటూ వుండదు. ఈసారి మళ్ళీ వచ్చింది. 1968 లో కృష్ణా, పశ్చిమ గోదావరి మరికొన్ని జిల్లాలో ఎరువుల పంపిణీకై కొందరిని ఏజంట్లుగా నియమించారు. వీరి పేర్లను శాసనసభకుకూడా అందజేశారు. ఐతే, అలా ఏజంట్లుగా పేర్కొనబడిన వ్యక్తులుగాని, వారి సంస్థలుగాని ప్రభుత్వ రికార్డుల్లో తప్ప ఎక్కడా లేరని, వలువురు శాసనసభ్యులు వాదిస్తున్నారు.

ఇది తను సృష్టించుకొన్న వ్యవహారం కాకపోయినా ప్రస్తుతం వ్యవసాయశాఖకు మంత్రిఅయిన కాకాని వెంకటరత్నంగారు ఈ ప్రశ్నలకు జవాబివ్వకోవలసి వస్తున్నది. తగినవివరాలు చేసేగాని వివరాలు చెప్పలేనని కాకాని ఎంతచెప్పినా సభ్యులు వినిపించుకొనక విషమైనానరే దీనిపై చర్చ జరిగితీరవలసిందేనని, ఈ "కుట్ర" జాలనం కావలసిందేనని శ్రీ పి.వి.కె. రావు, శ్రీ వావిలాల మొదలైనవారు మంగళవారంనాడు శాసనసభలో పట్టుబట్టారు. చివరికి మంత్రి ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదని అధ్యక్ష స్థానంలోవున్న ఉపసభాపతి శ్రీ వాసుదేవనాయక్ చెప్పవలసి వచ్చింది.

సంపూర్ణంగాను, సంతృప్తికరంగాను వున్న సమాధానాలు చెప్పకుండా తప్పించుకు చూడడం మంత్రులకు అలవాటే. తర్లుబాడు సమితిలోని కురిచేడుగ్రామంలో పబ్లిక్ హెల్తుసెంటర్ స్థాపనగూర్చి తోట రామస్వామిగారిచ్చిన సమాధానం కూడా ఈ కోవకే చెందినదే.

ఈ సెంటరు భవన నిర్మాణానికై ప్రజలు ఇచ్చిన విరాళాలను సమితి సిబ్బంది జీతనాలకై వినియోగించేశారు. అలాచేసి నాలుగేళ్లయింది. ఇంత వరకు తిరిగి ఇవ్వడమో లేక ప్రభుత్వమే భవనాన్ని ర్మించడమో చేయలేకపోయారు. పైగా సంబాయిషీ ఇవ్వడానికి రాజధానికిరమ్మని ప్రభుత్వం పిలిస్తే సభ్యులు. ఈ సంగతు లన్నింటిని మంత్రిగారే పాపం శాసనసభలో ఒప్పుకున్నారు.

"రాష్ట్రంలో ప్రభుత్వమంటూలేకుండా పోయింద"ని ఒక శాసనసభ్యుడన్నాడంటే ఆశ్చర్యమేమి వుంది?

ఇలాంటిదే వరొక సంఘటన. వరంగల్లో ఒక మాజీ సర్పంచ్‌గారు పందా రుతీర్థ వాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణవచ్చి రెండేళ్లయింది. ఇంతవరకు పోలీసులు నగర్ పంచాయితీపైన కేసుపెట్టేటందుకు తీరలేదు. శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులు నిమగ్నులై వున్నారు కదండీ అని మంత్రిగారి సంజాయిషీ.

ఇలా జరుగుతోంది మన ప్రభుత్వం, సోషలిస్టు రాజ్య నిర్మాణం!

—

ఉచితం రూ. 5,000 లు

(40 గొప్పబహుమతులద్వారా)

వేసవికాలంలో హాయినిచ్చే రుచికరమైన, పేరెన్నికగన్న

"పూర్ణా"

వారి ఐస్‌క్రీమ్‌గాని లేదా లిమోని, ఆరంజి పైనాపిల్ శీతల పానీయములుగాని సేవించినవారికి యిచ్చు

"ఉచిత కూపను"ద్వారా

ఈ క్రింది 40 గొప్ప బహుమతులను పొందండి:

మొదటి బహుమతి



"విక్కి" సూపర్ లక్సన్ మోటారుసైకిలు

(రూ 2500 లు విలువగలది)

రెండు-రెండవ బహుమతులు:

రాలీ సైకిలు

(రూ. 300 లు విలువగలది)

పన్నెండు-మూడవ బహుమతులు:

ఫిలిప్స్ "విక్రమ్" రేడియోలు

(రూ. 100 లు విలువగలది)

ఇరవై ఐదు-నాల్గవబహుమతులు.

పెద్దసైజు ఐస్‌క్రీమ్ ఫ్లాస్కులు

(రూ 30 లు విలువగలది)

5-3-70 తేది మొదలు 31-7-70 తేది వరకు

పై కూపన్లను 15-8-70 తేది కలిపి నెల్లూరులోని మా ఆఫీసునందు ప్రైజులు ఎత్తబడును. ప్రైజులు పొందినవారు, పూర్తి అడ్రసు, కూపను నెంబరు, పొందిన ప్రైజు, తెలిపిన ప్రైజు చేర్చగలము.

అతిసులువుగా! అదే వుచితకూపనులతో

మరియొక గొప్ప అవకాశము

రూ. 12,500 లు విలువగలిగిన

రూ. 7-50 లు ఖరీదుచేసే

హేమర్ మాష్టర్ ఐస్‌క్రీం టంబ్లర్ ఫ్లాస్కులు పొందండి

ఎలాగంటే? మీరు మా ఏ డీలరువద్దనైనా "పూర్ణా" ఐస్‌క్రీమ్‌గాని లేదా శీతలపానీయములుగాని సేవించినపుడు మీకు యిచ్చు ఉచిత ప్రైజుకూపన్లను జమచేయండి. 150 కూపన్లు అయినతర్వాత 31-8-70 తేదిలోగా ఆకూపన్లు మాకుచేర్చి రూ. 7-50 లు ఖరీదుచేసే పైతెలిపిన "హేమర్ మాష్టర్ ఫ్లాస్కును" పొందండి.

—పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరి, నెల్లూరు.

గమనిక:- "పూర్ణా" స్పెషల్ తయారు "లిమోని" శీతల పానీయము, మంచి తేనె, నిమ్మరసము, చక్కెర మొ॥ వానితో శాస్త్రీయపద్ధతులతో తయారుచేయబడినది. దీనిని చిన్న పిల్లలు మొదలు పెద్దవారివరకు వాడవచ్చును.

వెంకటగిరి పంచాయతి సమితి

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, వెంకటగిరి పంచాయతి సమితి ఈ దిగువ సుదహరించిన గుడ్డలు (సాంఘిక సంక్షేమ పాఠశాలలోని బాల-బాలికలకు ఉపయోగించుటకుగాను) 16-3-70 తేది పగలు 11 గంటలకు సీలువేసిన టెండరులు పంచాయతి సమితి కార్యాలయములో బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరువారిచే గాని వారి అనుమతి పొందినవారిచేగాని స్వీకరించబడును. సదరు టెండరు అదేరోజున పగలు 11-30 గంటలకు టెండరుదారుల సమక్షమున తెరువబడును. నిర్ణీత ధరావతు చెల్లించి టెండరు దాఖలు చేయవలెయును. యితర వివరములు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

వ. నె.	గుడ్డ వివరము	ఎస్టిమేటుమొత్తం	ధరావతు
(1) బాలురకు చొక్కాలకు (2) బాలురకు నిక్కరులకు (3) బాలికలకు గౌనులకు	రూ. 1500/- లు (రూపాయలు పదునైదువందలు)	రూ. 50/- లు

—పి. అభిషేకం,

బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు - వెంకటగిరి - నెల్లూరుజిల్లా.

గుంటూరు ప్రి॥ సబు కోర్టులో

S. C. No. 219 of 1965.

శ్రీ వేణుగోపాలస్వామి Temple పెదవరము represented by its E. O. ... —వాది.

(1) వకాలం రహిమానా చనిపోయినందున వారసు ప్రతివాదులు (2) షేకు పెద కాశాబి (3) ఈ చిన కాశాబి (5) వకాలం పెంశానాసాహెబు 2 TO 5 - సాకిన - పెదవరము .... —ప్రతివాదులు.

పై నెంబరు దావాలో 2 TO 5 ప్రతివాదులకు దావానోటీసులు అందనందున పై కోర్టువారు Notice by పబ్లికేషన్ నిమిత్తం 25-3-70 తేదికి వాయిదా వేసినారు. అతేగాను మీరు యిదే రోజు పగలు 11 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై తెలుపుకోవలెను.

—R. జయప్రద - వాదిఅడ్వొకేటు.




సంతతం వెన్నెలు పోగొట్టుకొంటి మరిగే

అమృతాంజనము

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు ఉన్నాయి. త్వరగా నమ్మకమైన ఉపశమనం కలిగిస్తుంది. ... 78 ఏళ్ళ పేరు గడించిన అమృతాంజన్ ... బాధలు, ... తగ్గించు ఔషధమైనది.

... ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా ఉంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ ... 'ఏలో' ...

అమృతాంజన్ లిమిటెడ్

కచ్చి శేషమ్మ దేయు ప్రకటన

నా భర్త పున్నగిరి వెంకమ్మ మరణానంతరం అమె పిత్రార్జిత కుమార్తె అయినట్టి గూడూరు కాలూకా, కావేటిగ్గా మంలోని యింటి - కాలీస్థలము గల ఈ క్రింది స్థిరాస్థి సంక్రమించి వున్నది. నా కుమారుడు కచ్చి వెంకటరామ బాలసుబ్రహ్మణ్యం వురఫ్ బాబు. ఈ ఆస్తిని విక్రయించదలచి వున్నాడని నాకు తెలిసినది. సదరు అస్తిపై అతనికి ఏలాటి హక్కు లేదు. గనుక సదరు ఆస్తిని గురించి అతను ఎట్టి కాగితములు వ్రాసిగాని ఏమి జరిగించినను అవి చెల్లనేరవు. నన్ను బాదించనేరవు. అతను చేయు ఋణములకు నహితము నాకెట్టి సంబంధము లేదు.

(1) వాగులమర్రి నె 6 రు పట్టా, సర్వే నె 6/1 రు, య 2-15 ట్లు మాగాణి.

(2) కొత్త చెర్వు నె. 68 రు పట్టా,

సర్వే నె 23/4 రు మెట్ట య 0-68 ట్లు
సర్వే నె 27/5 రు మెట్ట య 1-19 ట్లు
సర్వే నె 28/5 రు మెట్ట య 0-81 ట్లు
సర్వే నె 28/11 రు మెట్ట య 0-11 ట్లు
సర్వే నె 28/11 రు మెట్ట య 0-14 ట్లు
—కల్లు:- య 2-93 ట్లు

(3) సర్వే నె 22/3 రు మాగాణి య 0-19 ట్లు
నె 22/5 రు డిటో య 0-08 ట్లు
నె 22/8 రు డిటో య 0-11 ట్లు
నె22/10 రు డిటో య 0 53 ట్లు
నె 27/3 రు డిటో య 0-09 ట్లు
నె 30/1 రు డిటో య 0-36 ట్లు
నె 30/4 రు డిటో య 0-41 ట్లు
- కల్లు:- య 1-72 ట్లు

కచ్చి శేషమ్మ.
W/o Late కచ్చి సుబ్రహ్మణ్యం
కేరాఫ్ భట్టారం శ్రీమ్మ,
173, బృందావనం - నెల్లూరు

In the Court of the Munsiff Magistrate Wanaparty Tq.
Mahabubnagar Dist. A. P.
Present :- Sri P. C. Madduleti Reddy, B. A. B L, Munsiff Magistrate
E. P. 14/69 in O. S. 6/1968
Md. Yousuf. ... —D. Hr.
Md. Khaja. ... —J. Dr.

ఇందుమూలమున ప్రజలకు తెలియపర్చడమేమనగా, పై కోర్టులో పహమ్మదు ఖాజ- వ. షేకు బాషే, వనపర్తి J. D. House Door No. 14/34, and 8-1 situated at Wanaparti Ragigadda locality, in Wanaparti 17-4-1970 తారీఖు ఉదయం 11 గంటలకు పై కోరునందు యాలము వేయబడును. అవసరమున్నవారు కోర్టుకు హాజరయి యాలములో పాల్గొనగలరు.

By order of Court.
—Md. YOUSUF, D. H.

గుంటూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

S. C. No. 822 of 1969.

శ్రీ సత్యనారాయణ ట్రేడింగు కార్పొరేషన్ రెప్రజె- ఇడ్ బై- యిట్సు - మేనేజింగు పార్టనర్ కనపర్తపూడి సత్యనారాయణమూర్తి ... —వాది.
దాట్ల సాయిపిలు —ప్రతివాది

పైనె బరు దావాలో ప్రతివాదికి సమన్సు తీసుకోనీసూ ప్రతివాదికి మట్టన దన ఈ పత్రికా ప్రచురణద్వారా నోటీసు వాయిదా 31-3-70 తేదికి వేసిరి. సదరు వాయిదా నాడు పగలు 10½ గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై మనవిచేసుకొనని యెడల ఏకపక్షంగా తీర్మానించబడును.

—వాది అడ్వొకేటు.



కొలను బ్రహ్మానందరావు

కథానాయిక మొల్ల– చిత్రం నీట్‌గావుంది– అభినందనీయంగావుంది

ఆ టూరి వెంకటేశ్వరరావు 'కుమ్మరి మొల్ల' నవలనురాసి దాదాపు 18 సంవత్సరాలవుతుంది. నిజానికి మొల్లకు చరిత్ర వున్నదో లేదో నా- యిన్నాడు సద్మనాభం దర్శకత్వం నహించిన ఈ 'కథానాయిక మొల్ల' కు చాలా చరిత్ర వుంది. అది తెలుసుకోవటం అవసరం.

నాగయ్య, కృష్ణవేణి హయాంలో ఈ కథను చిత్రంగా తీయాలని ఆ టూరి దీన్ని తయారుచేశారు. కాని అది జరగలేదు. తర్వాత నవలగా ప్రింట్ అయింది. ఎల్. వి. ప్రసాద్ దీన్ని తెరకెక్కించాలని హక్కులు కొన్నారు. అయన తీయలేదు కాని తీస్తాను అంటూనేవచ్చారు. చివరికి ఆంటూరి ప్రసాద్‌గారి దగ్గర ఆయన తెలుగు హక్కులనుమాత్రం వదిలి యిచ్చేశారు. ఆ హక్కులను ఆ టూరి పద్మనాభానికిచ్చారు.

ఎల్. వి. ప్రసాద్‌లాంటి కోటీశ్వరుడు కూడా చేయలేని సాహసాన్ని 'ఆఫ్టరాల్' ఒక చిన్ననిర్మాత చేసినందుకు ముఖ్యంగా అభినందించాలి.

అయితే– మొన్న పద్మనాభం 'కథానాయిక మొల్ల' చిత్రాన్ని చూపించారు– చిత్రం చాలా నీట్‌గా వుంది. దర్శకత్వ ప్రతిభలు చక్కగా కనిపిస్తాయి చిత్రంలో. పదిహేనువేల పైచిలుకు పాదవున్న ఆ చిత్రాన్ని చూస్తుంటే ఎక్కడా చిను గెత్తదు. పామరజనాన్ని రంజింప చేయాలనే ధ్యాసలో ఎక్కడా అనవ్వత, అశ్లీలాలు లేకుండా, రామాయణ మహా కవయిత్రి మొల్లకు న్యాయం చేకూర్చాడు దర్శకుడు పద్మనాభ..

మొల్లగా వాణిశ్రీ నటన వున్నతశిఖరాల నందుకుంది. నగంవరకు అల్లరి పిల్లగా, బాధ్యత తెలుగని కన్నెపిల్లగా వాణిశ్రీ నటన ప్రేక్షకులను గిలిగింతలు పెడుతుంది. రెండోభాగంలో, ఆమె తేపుట్టి పెళ్ళాకి, రామాయణ మహాకావ్య రచన ప్రారంభించిన ఘట్టంలో ఆమె వయసు చిన్నదైనా, భావ ప్రకటన బాగుంది. పరిణతి వుంది.

తర్వాత– రామాచారిగా నాగభూషణం నటన బాగుంది ఈ యిద్దరూ ప్రేక్షకుల్ని ఆకర్షిస్తారు.

'మొల్ల' చిత్రానికి గ్యారంటీకూర్చిన వారిలో సంగీతదర్శకుడు కోదండపాణి, రెమెరామెన్ సత్యనారాయణకూడా ముఖ్యులు. కోదండపాణి క్లాసికల్ సంగీతాన్ని లలితంగా మధురంగా మేళవించారు.

మొల్లకు చారిత్రకాధారాలేమీ లేకపోయినా, ఆ టూరి సేకరించిన సమాచారాన్ని ఆధారంచేసుకుని దర్శకుడు పద్మనాభం ప్రతిభావంతంగా తీసిన ఈ చిత్రాన్ని తెలుగుప్రేక్షకులు ఆదరిస్తే మనకు మాత్రం మంచిచిత్రాలెందుకురావు? — విస్తుంది.

ఎన్. టి ఆర్.–సావిత్రి

ఈవారం విశేషాల్లో – ఎన్. ఎ టి. వారి 'కోడలు దిద్దిన కాపురం' ప్రారంభం కావటం! కళయు గార్డెన్స్‌లో టి వి. రాజు సంగీతదర్శకత్వాన పాటల రికార్డింగ్ ప్రారంభించారు. మహూర్తానికి సుంకవల్లి

—తరువాయి 7 వ పేజీలో

ఒక సమీక్ష

'నెల్లూరు' నాటక పోటీలు

గ్రిద్దలూరు గోపాలరావు

* * *

నటనాలయం :

శ్రీ ప్యారక్షన్ను శ్రీశైలంవారు ప్రదర్శించిన నాటకం. నాటకాశకోనం తన అస్తిత్వాన్ని, అంతస్తును త్యాగంచేసిన ఒక వుత్తమనటుని వుదాత్తమైనగాథ. రచనలో బిగువులేదు. సమర్థులైన నటుల చేతిలో శక్తిగట్టిగల నాటకం. శ్రీశైలంవారు దక్తి కట్టించలేకపోయారు. రాజారావుపాత్రలో శ్రీ ఎ. జగన్నాథరావు ప్రఖ్యాత రంగస్థలనటుడు బళ్ళారి రాఘవలా మేకప్ చేసుకొని చక్కగానే ఆ పాత్రకు సరిపోయాడు. అందరి నటుల్లోను యితను మెరుగ్గా కనపించాడు. మిగతావారిలో యింకా కృషి అవసరం. నాగభూషణం (విలన్) పాత్రలో శ్రీ యం. జానకిరాం పర్వాలేదు. శ్రావ్యమైన సంగీతం అందించారు.

ఇది ఆత్మహత్య :

మంజులా ఆర్ట్సు, నెల్లూరువారి పనశేం ప్రదర్శన. ఇందులో నటించిన ఎనిమిది మంది నటీనటులు కలిసి వారి శక్తి వంచన లేకుండా యీ నాటకాన్ని హత్యచేశారు. ఎంతో అసహనంగల జానకి రెండు కొత్తులు వేసింది. వరదరాజులుపాత్ర పువ్వానదోరణిలో సాగింది. గోవిందరావు పాత్రధారి నటన కృత్రిమంగా కనపించింది. రంగనాయకులు పాత్రధారి శ్రీ శ్రీ టి. యస్. చౌదరి వుచ్చారణ అభివృద్ధి చేసుకుంటె మంచినటుడు కాగలడు. రెండవరంగం చివరన పాత్రలు మాట్లాడుతూ వున్నాయి తెరదింపేశారు. రంగస్థలంపై నటులు ఎంత ప్రముఖమో తెరవెనుక పని చేసే వాళ్ళుగూడా అంత ముఖ్యంగా వుండాలని యీ సమాజంవారు తెలుసుకోవాలి.

మారీమారని మనుష్యులు:

వరకట్నం సమస్యపై రచనసాగింది. సమస్య మంచిదే. కాని అది ప్రొత సంధ్రాలో గాన్తె చురుకుగా చూపివుంటే రక్తికట్టేది. ఆర్. యం. చవన్ కళానిలయం, హైదరాబాదువారు యీ నాటకాన్ని ప్రదర్శించారు. పద్మపాత్రలో రాజ్యశ్రీ నన్ని వేశాలకు తగ్గ స్థాయిని అందుకోలేకపోయింది. తిరుపతి పాత్రలో శ్రీ కె. కోటీశ్వరరావు సాత్రికమైనమంగళగిరి నవ్వేదు చక్కగా నటించారు. శ్రీ పి. వి. రావు అత్తవారియింటినుంచి కోపంతో వెళ్ళుతూ కోటు మందంమీపవుంచి తనతో తీసుకోపోవడం మర్చిపోనే పోతూవుంది. నటనలో ఇంకా సాధనఅవసరం ప్రదర్శన రక్తి కట్టలేదు

మాటతప్పకు:

కాంగోత్రాలపేరిం ఒక అమ్మాయిని, కులాంతరమైన ఒక బ్రాహ్మణుడు పెండ్లి చేసుకోదలచినప్పుడు. అందువల్ల అతను చాలా గడ్డు సమస్యలను ఎదుర్కోవలసివస్తుంది. అయినా అతను ఆ అమ్మాయిని అదరిస్తాడు. రచన బాగుంది. ఇందులోని శంకరశాస్త్రి పాత్ర, రవికుమార్ ప్రాతినిధ్యవేశోశగ్రం. శంకరశాస్త్రి పాత్రలో శ్రీ కె. సత్యరంగారావు జీవించారు. చక్కని సంఘర్షణతో కూడిన యీ పాత్రను చాల చక్కగా పోషించి వుత్తమనటుడని పించుకున్నారు. శ్రీ యం కోదండరామన్ హీరోపాత్రకు సరిపోలేదు. పల్లీశ్వరయ్య విలన్‌గా పర్వాలేదు. రవికుమార్ చాపుకోసి కొతుకులు వేశాడు. రాఘవయ్య పాత్రధారి శ్రీ పల్లికార్జునరావు యీ నాటకాన్ని బాసీ చెయ్యకపోతే, అభ్యుదయా కళాసమితి, అనంతపురం వారు యీ నాటక ప్రదర్శనకు నల్పిన కృషికి ఫలితం దక్కి వుండేది..

మహానటుడు :

వేంకటేశ్వర ఆర్ట్సు థియేటర్సు, గుంటూరువారు ప్రదర్శించిన నాటకం రచనలో బలం లేకపోయినా శ్రీ బయ్యవరపు వెంకటేశ్వరరావు, సీతాలత ప్రదర్శనాన్ని రక్తికట్టించారు. వీరిద్దరూ లేకపోతే ప్రదర్శన చూడ బుద్ధిపుట్టేదికాదు. మంచిలైటింగ్ ఎఫెక్ట్సుచూపారు సంగీతం బాగుంది. వెన్నెల రాత్రి, కొబ్బరిచెట్లు అకలవాటున చందురుడు చూపుతూ రంగస్థలంపై చూపిన అలంకరణ చాలా సహజంగా వుంది.

ఉదయసంధ్యలు :

సింహపురి లలితకళాసమితి, నెల్లూరు వారు ప్రదర్శించిన నాటకం. పోటీకి నిలవదగినశక్తి యీ నాటకంలో కనపించలేదు. లక్ష్మణరావు వేషంలోను నటనలోను కనీ నటుడు గుమ్మడిని అనుకరించటం మానుకుంటేమంచిది. రాజగోపాల్, పల్లికార్జునరావు, శ్యామల నటనాశక్తి, బూడిదలో పోసిన పన్నీరైంది సుబ్బారెడ్డిగా మంచి దర్శకత్వంక్రింద రాణించగల సూచనలు కనపిస్తున్నాయి. జయనిర్మల పర్వాలేదు. సహజంగానటించి నర్పించగల పి. హెచ్. మందరామిరెడ్డి యీనాటకంలో లేకుంటే యీప్రదర్శన చూడటం చాలాకష్టంగానే వుండేది.

కలలు–కన్నీళ్లు:

ప్రాజెక్టు ఆర్ట్సు, విలాయ్‌వారి ప్రదర్శన. పరిషత్ పోటీలో నెగ్గవచ్చని కలలు కంటూ వచ్చినట్టున్నారు. నాటకం ప్రదర్శన తర్వాత వీరికి కన్నీళ్లే మిగిలాయి. తాతా అప్పారావు ఒకచోట కొతుకవేస్తాడు ఒకచోట ముందుగానే డైలాగ్‌చెప్తాడు. బంగారం పాత్రధారి ఆదారి, లోపలినుంచి వచ్చేగ్గుడు దోపకర్తను తొలగించుకోని రావాలి కాని 'మ్లా' కర్తను తొలగించుకోనిరావటమేమిటి? "బూ" కర్తన ఇంటి గోడకాదా! గోడను ప్రక్కను నెట్టుకొని రాగలరా ఎవరైనా?

విరజాజి :

ఆంధ్రా ఆపోసియేషన్, రూర్కెలా వారు ప్రదర్శించిన నాటకం. రచన బాగుంది. ఇందులో ప్రొఫెసర్, విమల పాత్రలు రెండు ప్రాణాలు. నాటకానికి చక్కగా నిలబెట్టాయి. ప్రొఫెసర్ పాత్రను శ్రీ వై రమణారావు చాలా సంయమనంతో పోషించారు ఈ పాత్రకు సంబంధించి సంభాషణలు చాలా యింపుగా వున్నాయి. విమలపాత్రలో శ్రీమతి విజయలక్ష్మి తనకుతానే సాటిగా నటించింది పరిస్థితుల ప్రభావంవల్ల అమె ఒక నన్నివేశంలో ప్రాణమునకు. ఆ నన్నివేశంలో ఎంత సహజంగా నటించిందో చెప్పనేను మాటలు చాలవు. కబి పాత్రలో కవి ప్రభాకర్ కొంత వెలితిని కనపించాడు ప్రదర్శన, పారంభంలో నేపథ్యం నుంచి చెప్పిన వాటిని సరిగా వినిపించలేదు. ప్రదర్శన ఆసాంతం రంజకంగా సాగింది. - (సశేషం)

పల్లెల వార్తావళి

(3వ పేజీ తరువాయి)

ఆయన వుపన్యాసం దీర్ఘమనిపించలేదు. ఏమైనా చదువుకున్నవారు చదువుకున్న వారేగదా!

రెండుమూడు సమస్యలను శ్రీ రామమూర్తి చాలసూటిగాచెప్పారు- రెండువేలమంది పేదవారు ఇళ్ళు లేక అల్లాడుతున్నారు రోడ్లప్రక్క, అరుగులప్రక్క, శ్మశానాల్లో- ఒకసమాధికి ఇంకోసమాధికి మధ్యనదేశాల్లో- అనారోగ్యకర వాతావరణంలో నిశ్చ ష్టంగా జీవిస్తున్నారు. చెట్టువట్టలేని అతిపిన్నదేశం ఇవ్వనుకు అనగాని కావటనినాతవుంది. ఎంత కాలంగానో అడుగుతున్నాం, ప్రాధేయపడుతున్నాం, పోట్లాడుతున్నాం. చెంచు రామానాయుడుగారి చేతిలో అటవీశాఖవుండగా ఈ విషయం పరిష్కారమార్గానికి వచ్చింది. ఆశాఖ వారిమండి వైరాలగదంతో వచ్చి అది మూలబడింది. ఆ రెండు వందలయారాలై ఎకరాల అడవిగాని ఆ అటవీప్రదేశాన్ని ఇప్పిస్తే, ప్లాట్లు చేసి పేదలకు వుచితంగా పంచిపెడతాం. ఈ విషయంలో సంజీవరెడ్డిగారు సహాయపడాలె- అని హృదయం కరిగేట్లు వివేదించారు రామమూర్తి. ఇక మునిసిపల్ స్కూళ్ళసంగతి చెప్పారు అన్నీ అద్దె కొంపలు. దిపేరులేదు. అవ్వదరిద్రంగా వున్నాయి. పిల్లలచదువుకు మంచి వాతావరణమే లేదు. స్కూళ్ళ కట్టుకోడానికి రిలిస్యూవారిలోట్లు అడిగాం. దాతలను పట్టుకొని, చిన్నగా స్వంత భవనాలకు ప్రయత్నిస్తాం. మునిసిపాలిటీ ఆదాయం 4 లక్షలు. అందులో 70-75 వేలమాత్రమే ప్రతేవ యోగ కార్యాలకు లభ్యమవుతున్నది. తక్కినదంతా జీతాలకే సరిపోతున్నది. మునిసిపల్ విధుల నిర్వహణకైనా అవకాశంలేదు ఈ వ్యవస్థ (Set up) బాగలేదు- ఆ వేదనతో అన్నారు శ్రీరామమూర్తి. రోడ్లు అధ్వాన్నంగా వున్నాయి. గులక. తారు తోలించాం. రోడువేయడం పూర్తికాగానే కంట్రాక్టర్లకు డబ్బివ్వలేమని చెప్పాం. కాని రోలరులేక సంవత్సరంనుండి పనిలిచిపోయివుంది ఇదీ మా స్థితి- అన్నారు రామమూర్తి. అలరున మంచినీటి పథకానికి ఎల్. ఐ. సి. నుండి 7 లక్షల ఋణం పొందుటకు ప్రభుత్వ పూచీ ఇప్పించవలసిందిగా సంజీవరెడ్డిగారికి విజ్ఞప్తి చేశారు. రామమూర్తి ఇంకొకొర్కకూడా కోరారు- కొత్తజిల్లా వచ్చిన కారణంగా, కావలిలోని విద్యుచ్ఛక్తి శాఖ డి. ఇ., జిల్లా వ్యవసాయ శాఖవంటి కార్యాలయాలు తరలిపోయే ప్రమాదమున్నది, అవసిపోతే కావలి ప్రాధాన్యం పోతుందని, వాటిని తరలించకుండా చూడవలసిందని కోరారు.

శ్రీ సంజీవరెడ్డిగూర్చికూడా శ్రీరామమూర్తి పొగడ్తలు లేకుండా రెండు మాటలైనా బొధిత్యంగా చెప్పారు. స్వయం కృషితో పైకివచ్చినవాడు సంజీవరెడ్డి చిత్తశుద్ధి, శ్రద్ధ, పట్టుదలకలవాడు సంజీవరెడ్డి, అటువంటివాడు మంత్రి కావడం అదృష్టం అన్నారు.

సంజీవరెడ్డి ముక్తసరిగా మాట్లాడారు. అడిగినాని అడగని ఇవ్వడానికి ఇంతకాలం సంకోచించడం విచారకరమన్నారు. ప్రజలు తాత్కాలికావసరాలు దృష్టిలో వుంచుకోరేగాని, సర్వాంధంగా ఆత్మను చుకునే పరిస్థితులను ప్రభుత్వం కల్పించకూడదని సంజీవరెడ్డి వెలిబుచ్చారు. ఈ విషయంలో, మంచినీటిస్కీము విషయంలోను, తాను తప్పక సహాయపడగలనన్నారు ఒంగోలు జిల్లా అవతరణ తర్వాత నెల్లూరుజిల్లా నరివాద్దు వట్టుఅమైనందువల్లను, కావలిగాల్య ఇప్పటికున్నా అంత లోపవడలేదుకాబట్టిన్ని, ఎవరైనావచ్చి జ్ఞాపకం చేసేవరకు తమ సమస్యలను మరచిపోతారు కాబట్టిన్నీ కావలి పాలలకు ప్రత్యేకం అభివృద్ధాల సహాయం చేస్తుంగదని శ్రీ సంజీవరెడ్డి తగొక్తిపూర్వకంగా హామీఇచ్చారు

మునిసిపల్ సెక్రటరీగారట- సందరన సమర్పణం చేశారు, అది కొంచెం విచిత్రంగా అయిందనుకోండి; సభకు అధ్యక్షత వహించిన మునిసిపల్ చేర్మెన్ మొదలు, ధన్యవాదాలు చెప్పినతనవరకు అందరికి సందనాలు చెప్పారువారు!

' ' '

మునిసిపల్ సన్మానం తర్వాత విశ్వోదయను తొంగిచూదాను. హాస్టళ్ళం చేరుట. హాహాహా ఎంత బాగుశ్రీదనుకున్నారు! విద్యార్థి ప్రతినిధుల-సిగ్గులేదు బుద్ధిలేదు అనేరకంగా అతి సౌమ్యంగా మాట్లాడారు. అటిపన రెక్టార్ శ్రీ రామచంద్రారెడ్డి పుపన్యసించారు. ఎంత హృదయావేదనతో మాట్లాడారా అనిపించిది ఇంతప్రవృత్తిని మానుకొని, మానవత్వంతో వ్యవహరించి, నన్నకు మంచిపేరు తేవలసిందిగా ఆయన విద్యార్థులకు విజ్ఞప్తిచేశారు సభ జరుగుతూనేవుంది; రామచంద్రారెడ్డిగారు బుద్ధిమాటలు చెప్తూనేవున్నారు; రెండు వర్గాల విద్యార్థులు ఒక మూల ముష్టియుద్ధాలలో వున్నార!

విశ్వోదయలో రాజకీయాలు ఎక్కువై పోయాయని వినికిడి. విశ్వోదయను అపూర్వ ఆదర్శసంస్థగా రూపొందించాలని డి. ఆర్. కలలు కంటుంటారు; అహర్నిశలు నిస్వార్థంగా కృషిచేస్తుంటారు. మరి ఈ రాజకీయ వూబువానకెందెందు ఈ క్రమశిక్షణా రాహిత్యమేంది! చదువులకంటే ఈ విషయాలు ముందు శ్రద్ధ వహించ తగినవని మనవి.

ఈ సభలో మంత్రి శ్రీ సంజీవరెడ్డి కూడా మాట్లాడారు. మధ్యలో పోయి, మధ్యలోనే వచ్చేశారు.

' ' '

1 తేది వుదయం టి. వ. హైస్కూల్లో శ్రీ సంజీవరెడ్డికి టీపార్టీ తర్వాత క్రీడోత్సవాలను ప్రారంభించి, ఉపన్యాసం చేశారు తాళ్లపాళెం ఆనూనవ కృత్యాన్ని ప్రస్తావించి, శ్రీ సంజీవరెడ్డి ఇలాంటి అరాచకశక్తులను ఎదుర్కొనుటకు అందరూ సంసిద్ధం కావాలని హెచ్చరించారు. తర్వాత శ్రీ సంజీవరెడ్డి తాళ్లపాళెంపోయి నష్టపడిన హైకాదికత్యాని గురియైన వ్యదేకాని చూచి వెంకారెడ్డి కుటుంబీకులను పరామర్శించివచ్చారు.

మంతికి మధ్యాహ్నం ఉషా ఎంక్లిపల్స్ శ్రీ రామకృష్ణారెడ్డి, రాత్రి చేర్మెన్ రామమూర్తి విందులుచేశారు.

● కంచన ముద్రంలో బంజరు భూములపేరుతో పేదలనుండి పీజు గుంజబడుతున్నదని ఒకరుప్రానుస్తున్నారు. గ్రామస్థాయిలోనే యింత దోపిడైతే- ఇక పై స్థాయిలసంగతి అనుకునేదెందుక!

—

ఒంగోలు రాజకీయాలు

(3వ పేజీ తరువాయి)

రనజారెడ్డిగారు జి. ప. చేర్మెన్ కాదగిన తమయున్నవాదా అనే చర్చకూడా జరుగుతున్నది నెల్లూరు జిల్లాలో వుంది. ఒంగోలుకు పోయిన సమితుల్లో రెండు సమితులు నాయుడుగారివి; ఇంకో రెండుసమితులు ఒక శాసనసభ్యుడి వైఖరిపై ఆధారపడినవి; కొరవ మూడింటిమీద నారపరెడ్డిగారి పలుకుబడి వుంటనచ్చునేమో! అంటే రనజారెడ్డిగారికి స్వతంత్రంగా ఒక్క సమితికూడా లేదం దిన ర్ఘాలు అభిప్రాయం ఈ ప్రాంతగ శాసనసభ్యులు దాదాపు అన్ని నాయుడుగారి క్రిందనే జమ వ్రాయవచ్చునేమో! అటువంటప్పుడు జి. ప. చేర్మెన్ పదవికి రమణారెడ్డిగారిపేరు వినబడుతున్నదంటే. ఈ బలానికి అతీతమైన వలుకుబడి ఇంకేదైనా వుండాలని వూహ. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు మంత్రి నారపరెడ్డిగారల అభిమానం, ఆదరం రమణారెడ్డిగారి కున్నాయని; అది బందరీక్యా పేర్పడినదని అంటారు. ఏమైతేనేమి రమణారెడ్డిగారిపేరు జి ప. చేర్మెన్ పదవికి వినబడుతున దంటే, ఈ ప్రభావం వల్లనేనని ఈ వరిశీలకుని వూహ.

ఒంగోలు జిల్లాలో 17 సమితులు వుంటాయి. అందులో నెల్లూరు జిల్లాకు సంబంధించినవి 7; కర్నూలు, గుంటూరు జిల్లా భాగాలకు సంబంధించినవి చెరి 5. అంటే నెల్లూరు జిల్లా సమితులే ఎక్కువన్న మాట. ఇదిట్లావుంటే, అసలు కొత్తజిల్లాకు వ్యతిరేకులైన మార్కాపురం, గిద్దలూరు తాలూకాలవారు తమ ప్రాతినిధ్యం సంగతేమిటని ప్రశ్నిస్తున్నారు. చెంచురామానాయుడుగారికి కందుకూరు డివిజన్‌లోనే కాకుండా. ఒంగోలు ప్రాంతంతో పత్యంబంధాలు, స్నేహితులు, బంధుత్వాలు, వున్నాయి; ఆదరాభిమానాలూ వున్నాయి. అటువంటప్పుడు జి. ప. చేర్మెన్ నిర్ణయము నాయుడుగారి ప్రమేయంవుండదా? ఆయన మాటకు బలముండదా అనే ప్రశ్నలున్నాయి. ఈ విషయంలో నాయుడుగారు విస్మరింపబడితే. రేపు జనరల్ ఎన్నికల్లో నారపరెడ్డిగారికి నాయుడుగారి అభిమానుల సానుభూతి వుంటుందా అని కూడా ప్రశ్నింపబడుతున్నది. జిల్లా అవతరణరోజు. నారపరెడ్డిగారికి సన్మానం జరుగుతున్న సందర్భంలో, నాయుడుగారికి అసలు ఆహ్వానమేలేదని కొందరు అసంతృప్తి వెలిబుచ్చారు. తర్వాత నాయుడుగారు ఇక్కడకు వచ్చినపుడుకూడా ఘనంగా ఏమీజరగలేదు.

ఇక గుంటూరు ప్రాంతానికి సంబంధించి శ్రీ మోపర్తి వున్నయ్య వున్నారు. ఈయన చాలకాలంనుండి నారపరెడ్డిగార్ని కలపెట్టుకొని వున్నారు. ఆయన మాటే చెల్లు అని కొందరు అడుగుతున్నారు. అనసి పోతే స్థానికంగా అసంతృప్తం. ఇంకా అధ్యక్షాలు ఒక వర్గం చేతిలో, అందులో ఒక కులంచేతిలో వచ్చాయి. ఇది ఎటువంటి ఆపోహలకు, దురభిప్రాయాలకు దారితీస్తుందోనని వెలిబుచ్చుతున్న వారు లేకపోలేదు.

ఎలాగంటేకొద్దీ అన్నీ అనుమానాలు, సందేహాలు, సంశయాలు గోచరమవుతున్నాయి కాలం అన్నిసమస్యలను అనుగుణంగానో, ప్రతికూలంగానో పరిష్కరిస్తుందనుకోండి; కొత్తజిల్లా సమైక్య వాతావరణంలో పెంపొందాలంటే మానవ ప్రయత్నంకూడా అవసరం.

చిత్రజగత్

(6వ పేజీ తరువాయి)

పుండరీకాక్షయ్య గంగాధరరావు, రావు నారాయణశాస్త్రి. డి. ఎల్. మొదలైనవారంతా వచ్చారు.

ఎన్. టి. ఆర్. సావిత్రి నాయికా నాయకులుగా నటిస్తున, ఈ చిత్రానికి దర్శకుడు; యోగానంద్ నిర్మాత: శ్రీధి కృష్ణారావు ఏప్రెల్ నెలలో షూటింగ్ ప్రారంభమవుతుంది.



కొండపిసమితిలోని కామేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనాలకు ప్రవేశోత్సవం జరుపుతున్న పంచాయతీరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి, మంత్రి శ్రీ చెంచురామానాయుడుగారుకూడా చిత్రంలోవున్నారు.

వేలం నోటీసు

నెల్లూరు జిల్లా, ఆత్మకూరు తాలూకా, పెరమన (మజరా) ఆ గ్రామ దొర్వ గ్రామములో (సంగం) శ్రీ సంగమేశ్వరస్వామి వారి భూములలోని చెట్లను కొట్టుకొను హక్కును 16-3-1970 తేదిన పగలు 3 గంటలకు అంగా దొర్వ గ్రామంలో బహిరంగ వేలము వేయబడును వివరములకు ఈక్రింది అడ్రసువారిని కలిసికోనవచ్చును.

ఎ. పెంచెలరెడ్డి,

మేనేజిగ్ ట్రస్టీ.

శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానం,

సంగం.

గని మేనేజరు కావాలి

రాపూరు తాలూకా డెటురు గ్రామం దగ్గర మైకాగనికి మేనేజరు కావలెను. వారి అర్హతలు, అనుభవము, కనీసవేతనము తెలుపవలెను

వివరములకు :

Advt. Box No. 163

Zamin Ryot - Nellore.

కర్నూలు డి॥ జడ్జికోర్టులో

O. P. No. 6 of 1970.

మయినరు చీమల రామమజ్వారెడ్డి ఏషయములో ఐప్పు పెద్దలక్ష్మిరెడ్డి—అర్జీదారు. చీమల వోబులరెడ్డిసగైరా—రెస్పాండెంట్లు

ఊ అర్జీదారు మయినరు. స్థిరచరాస్తులకు మయినర్కు తనను వర్చునలుప్రావర్టీగార్డియన్‌గా యేర్పాటుచేయకోరి అర్జీ దాఖలు చేసినాడు. వాయిదా 26-3-70 తేదిన పగలు 10½ గం. పైకోర్టులో ఆక్షేపణ లున్నవారు తెలుపుకోవచ్చును.

—కె. కె. నాగప్ప, అడ్వకేటు.

నెల్లూరు మునిసిపాలిటీ టెండరు నోటీసులు

1. 1970-71 సం॥లో నెల్లూరు మునిసిపాలిటీకి సంబంధించిన ప్రింటింగ్ మరియు బెండింగు పనులు చేయుటకుగాను సీలు వేయబడిన టెండర్లు నెల్లూరు మునిసిపల్ సెక్రటరీవారిచే 16-3-1970 సాయంత్రం 4 గం॥ లోగా స్వీకరించబడును. స్వీకరింపబడిన టెండర్లు అదేరోజు 4-30 గం॥లకు టెండరుదారుల సమక్షములో తెరువబడును. టెండరు పెట్టదలచిన వారు రు. 100/- టెండరుడిపాజిటు మునిసిపల్ ఖజానాలో చెల్లించి సదరు రసీదును టెండరునకు జతపరచవలెయును. టెండరుఫారము రూ 1/- చెల్లించి పొందవచ్చును. టెండరుఫారమునందులేని ఫారములు స్వీకరింపబడవు. నిర్ణీతసేదీకిగాని, సమయమునకుగాని రాని టెండర్లు స్వీకరింపబడవు. మిగతవివరములు ఆఫీసు పనిచేయువేళయందు తెలిసికొనవచ్చును.

2 1970-71 సంవత్సరమునకు నెల్లూరు మునిసిపల్ లంగర్‌ఖానాకు ఆహార దినుసులు సప్లయిచేయుటకు నెల్లూరు మునిసిపల్ సెక్రటరీగారిచే సీలువేయబడిన టెండర్లు 16-3-70 సాయంత్రము 4 గం॥లోగా స్వీకరించబడును. వచ్చిన టెండర్లు ఆరోజు సాయంత్రము 4-30 గం॥లకు టెండరుదారులసమక్షమున తెరువబడును. టెండరుఫారము ఖరీదు రూ. 2-06 పైమునిసిపల్ ఖజానాలో చెల్లించి షెడ్యూలు పొందవచ్చును. టీ తపాలములో లేక సకాలములో లేని ఫారములు ఆమోదించబడవు. టెండరుదరావత్తు రూ 100/- మునిసిపల్ ఖజానాలో చెల్లించి సదరు రసీదును టెండరుతో జతపరచవలెయును. టెండరు షరతులు ఆఫీసువేళలయందు తెలుసుకొనవచ్చును.

M. A. RASHEED

B.A., LL.B.,

Secretary,

Nellore Municipality, Nellore.

కర్నూలు మునసబు కోర్టులో

O. S. No. 223 of 1969.

టి. శ్రీనివాసులు —వాది.

వడ్డె చిన్నఅయ్యన్న —ప్రతివాది.

— నోటీసు —

ఈ నెంబరులో ప్రతివాది అయిన నీపై వాది దాఖలు చేసిన ఋణకం దావా నోటీసుకు 9-3-70 తేదికి వాయిదా వేసినారు. ఆక్షేపణలున్న తెలుపుకునేది.

—కె. శంకరయ్య—వాదిఅడ్వకేటు.

ఆలూరు జిల్లామున్సిఫ్ కోర్టులో

E. P. 96/1968 O. S. 133/1967

లసుమవ్వ —వాది-డిక్రీహోల్డరు.

నరశింహవ్వ —ప్రతివాది-జె. డి.

ఇందువల్ల యావన్మందికి తెలియజేయునది ఏమనగా:- పైనంబరులో వాది- డి. హెచ్. తన ఇ. పి. మొత్తము రాబట్టుకొనుటకు ప్రతివాది జె. డి. యొక్క షెడ్యూల్ ఆస్తులను యాలంకు తెచ్చినది పై కోర్టులో 1-4-1970 బుధవారము ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగును. కావలసినవారు C. P. C. రూల్సు మేరకు యాలంలో పాల్గొనవచ్చును. వాది-డి. హెచ్. యాలంలో పాల్గొనుటకు ఇ. పి. నెం. 364/69 రు ద్వారా పై నంబరులో అనుమతించబడినది.

షెడ్యూలు ఆస్తులు:-

(1) కర్నూలుజిల్లా ఆలూరు తాలూకా యళ్ళారిలోని భూమి నర్కారువుంటి సర్వే నెం. 270-బి రు. యు 4-54 సెం. తరం రు. 5-13 ఆలూరు స. రి. డి. కి చేరిన కర్నూలు రి. డి. లోనిది. డి హోల్డరు విలువ రూ. 1600-00 లు. అమ్మిన కిమ్మత్తు రూ. 1500-00 కోర్టు అప్‌సెట్ ప్రైజు రూ. 1000-00 లు. సలువాది ఎక్కున్న భార్య మల్లమ్మ ఆయకమునకు లోబడి జరుగును. (2) కర్నూలు జిల్లా ఆలూరుతాలూకా యళ్ళారిలోని భూమి సర్కారువుంటి సర్వే నెం. 31 రు సి. డి యు. 2-55 సెం. తరం 2-88 ఆలూరు స. రి. డి కు కర్నూలు రి. డి. కు చేరినది. డి హోల్డరు విలువ రూ. 1500-00 అమ్మినాకిమ్మత్తు రూ. 1250-00 లు కోర్టు అప్‌సెట్ ప్రైజు రూ. 1000-00. సలువాది మల్లప్ప కొడుకు పొందవలసిన ఆయకం కులోబడి యాలం జరుగును.

షరా: మిగతా వివరములు కావలసిన వాది-డి. హెచ్ అడ్వకేటుగారి ఆఫీసులో తెలుసుకోవచ్చును.

—టి. కె. ఈరన్న శెట్టి, అడ్వకేటు.

ఒంగోలు వార్తలు

స్త్రీ హత్య

కమవరప్పాడు గ్రామానికి చెందిన వి. పద్మనాభ రెడ్డి, ఫిబ్రవరి 28 రాత్రి, తన భార్య లక్ష్మీకాంతమ్మను హత్యచేసినట్లు తెలుస్తుంది. ఆమె వయస్సు 20 సంవత్సరాలు. హంతకుడు అంతుచేడు. ఏ. ఎ. శ్రీ వి. వెంకటరావు నాగులుప్పలపాడు ఎస్. ఐ. శ్రీ పున్నయ్య దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాకోర్టులు రెండూ వెంటనే తెరవాలి!

జిల్లాకోర్టులు రెండిని గవర్నమెంటు ట్రైనింగు స్కూలులో వెంటనే తెరవవలసిందిగా, 2 తేది, శ్రీ ఎన్. హనుమయ్య అధ్యక్షత జరిగిన బార్ అసోసియేషన్ సమావేశం ప్రభుత్వాన్ని, హైకోర్టును కోరుతూ తీర్మానించింది.

ఇతరవార్తలు

ఒంగోలు జిల్లా 2 తేది నుండి ఏర్పడ్డప్పటికీ తాత్కాలిక జిల్లా కలెక్టరు ఆఫీసు మాత్రమే పనిచేస్తున్నది. కలెక్టరు కార్యాలయం ప్రస్తుతానికి పూర్వపు సబ్ కలెక్టరు ఆఫీసులో కాపురం చేస్తున్నది. రెవెన్యూ డివిజనల్ ఆఫీసు తాలూకా ఆఫీసులోకి మార్చబడింది.

ఒంగోలులో ప్రభుత్వాఫీసులు పెట్టేందుకు, తగిన భవనవసతి సమకూర్చేందుకు గాను హైదరాబాదు, టౌన్‌ప్లానింగ్ డైరెక్టరు శ్రీ వెంకటరామరెడ్డి ఒంగోలు కొచ్చి వివిధ స్థలాలను పరిశీలించి పోయారు. వివిధ శాఖలకు సంబంధించి, దాదాపు 30 ఆఫీసులు దాకా ఒంగోలులో పెట్టవల్సివుంది. దాదాపు 2, 3 వేలమంది ప్రభుత్వోద్యోగుల నియామకం జరగవల్సివుంటుంది ఈ ఆఫీసులకు భవనవసతి, ఉద్యోగస్తులకు ఇళ్ళ సౌకర్యం సమకూర్చాలంటే మాటలా?

ఒంగోలు పట్టణానికి దక్షిణ వైపున సుమారు 400 ఎకరాల భూముల్లో ప్రభుత్వ భవనాలు నిర్మిస్తారని అనుకుంటున్నారు.

ఇటీవల మంత్రి చెంచురామానాయుడు గారు వచ్చి ఈ భవనవసతి విషయమై స్థానిక అధికారులతో దీర్ఘంగా చర్చించారు. రంగారాయుడు చెరువు వగైరా స్థలాలనుకూడా చూచి వెళ్లారు.

ఏమైనా ఇప్పట్లో ఈ ఇళ్ళసమస్య, ప్రభుత్వకార్యాలయాల సమస్య గడ్డుగానే కనబడుతున్నది.

, , ,

కొత్త ఒంగోలు జిల్లాలో వచ్చే మేజాన్ నెల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకుగాను – గుంటూరు జిల్లా పంచాయతీ ఆఫీసరు కె. జేమ్సుగారు అడిషనల్ ఛార్జి క్రింద నియమింపబడ్డారు. కొత్తజిల్లా పంచాయతీ ఆఫీసరు నియమింపబడేవరకు వీరు ఆ స్థానంలో వ్యవహరిస్తారని తెలుస్తున్నది.

ఒంగోలుకు 6 మైళ్ళ దూరంలో వున్న నాయుడుపాలెం దగ్గర గ్రాండ్‌ట్రంకురోడ్డు మీద మళ్లీ మొన్నొకరోజురాత్రి ఆర్.టి.సి. బస్సు ముందు వెళ్తున్న రెండెద్దులబండిని గుద్దుకోగా అందులో ప్రయాణిస్తుండిన అద్దంకి వెంకయ్య (42 సం.) మరణించారు. మిగతా ముగ్గురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చేర్చబడ్డారు. ఒంగోలు దగ్గర రోడ్డుప్రమాదాలు ఎక్కువవుతున్నవి. రోడ్డు ఇరుకు వొక కారణం కావచ్చు.

—మా. వి.

కవిత్రయ జయంతులు

(3 వ పేజీ తరువాయి)

విద్యాలయం తెలుగు ప్రొఫెసరు శ్రీ తున్న డాక్టరు తిమ్మావజ్ఝల కోదండ రామయ్యగారు అధ్యక్షత వహించారు. ట్రెయినింగ్ కాలేజీ లెక్చరరు శ్రీ ఇలపావులూరి కామేశ్వరరావు భారతపద్య పఠనంతో సభ ప్రారంభమై, సాహిత్య అకాడమి సభ్యులు శ్రీ మరుపూరు కోదండ రామరెడ్డి పరిచయప్రసంగంతో సదస్యులు మాట్లాడారు.

శ్రీ తిమ్మావజ్ఝల కోదండరామయ్య మాట్లాడుతూ అనిశ్చితకరమైన అంశాలను వ్యాఖ్యానించారు. నన్నయముందునాటి సమస్యేవొకవిధంగా నేడుకూడా మనలను ఎదుర్కొంటున్నదన్నారు. నన్నయ సంస్కృతమహాభారతాన్ని తెలుగులోకి అనువదించేముందు– ఆనాడు సంస్కృతంలో అపారంగా వున్న విజ్ఞానాన్నంతా తెలుగులోకి దింపడమనేది ఎట్లావుండిందో ఈనాడుఇరువందలపిళ్లత ర్వాత మనలను సుశిక్షితమైన యూరోపియన్‌భాషల్లో వుండే విజ్ఞానాన్ని మన తెలుగులోకి దించుకోవడమెట్లా, అనే సమస్య ఎదుర్కొంటున్నదన్నారు. అందుకు నన్నయ తిక్కనలే మనకు నిజమైన మార్గదర్శకులుగా కనబడ్తారని అంటూ – మొదట నన్నయ వలె తెలుగును తత్సమీకరించుకొనే పద్ధతినే, నేటి సాంకేతిక పదజాలాన్ని ఆ దోరణినే తెలుగులోకి దించుకుని, కొంత దూరం వచ్చింది ఆ తర్వాత తిక్కన వలె తెలుగు జాతీయాలలో, నుడికారాలతో సంతరించుకొని స్వాతంత్ర్యం చేసుకోవడమే శరణ్యంగా కనబడుతున్నదని అన్నారు.

నన్నయను చదువుతుంటే పవిత్రమైన దేవాలయంలో పవిత్రమైన వాతావరణంలో ప్రశాంతమైన అనుభూతిని పొందినట్లుగా వుంటే; తిక్కనను చదువుతుంటే నవరసభరితమైన నాటకాన్ని తిలకిస్తున్న పరవశం కల్గుతుందన్నారు.

నన్నయ భారతాన్ని తెలిగించేముందు ఆయన అనుసరించిన కృత్యాద్యవస్థ; అంతరంగికమైన, బాహిరమైన కృత్యాద్యవస్థలు పరికిస్తే– ఇతరకవులు కావ్య రచనకుముందు మామూలుగా పొందే కృత్యాద్యవస్థకంటే భిన్నమైనదని చెప్తూ– మూలద్రావిడభాషనుండి క్రీ. శ. ఒకటవ శతాబ్దానికల్లా తమిళ, తెలుగు, కన్నడాలు విడివడి; ఆనాటికే తమిళం ప్రాచీన స్వతంత్రస్థితిని తెలుగు అందుకోలేక క్రియారూపకాల్లోను, విభక్తుల పరంగాను అవ్యవస్థలో వుండిన తెలుగు భాషను సువ్యవస్థీకృతంచేస్తూ''....దుర్గమార్గ జలగౌరవ భారతభారతీ సముద్రమును దరియంగనీదను విద్రాత్మనకైనను నేరవోలునే'' అని చెప్పుకున్న నన్నయ తెలుగు కావ్యావతరణకు భగీరథుడైనాడన్నారు.

అయితే మూలభారతానికి కవిత్రయం వారు మెరుగులు దిద్దారని అదనీ యిదనీ చెప్పేముందు సంస్కృత భారతాన్ని సాంగోపాంగంగా పరిశీలించి ఆమాట చెప్పడం ఉచితమంటూ సోదాహరణంగా వివరించి తన ప్రసంగం ముగించారు.

తర్వాత శ్రీ ఉండేల మాలకొండారెడ్డి పరిచయ ప్రసంగానంతరం శ్రీ వానమామలై వరదాచార్యులుగారు దాదాపు గంట సేపు తన కావ్యగానంతో సభను ఆనందాబ్ధిలో వోలలాడించారు.

మరురోజు వుదయం ఎర్రన జయంతికి గుంటూరు జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి కాలేజి అధ్యాపకులు శ్రీ వాగళ్ల గురుప్రసాదరావు యువకులైనా గట్టికృషి యాశే మాట్లాడారు. మంచిద్రాక్ష. విస్తృతమైన కావ్యపరిచయం; ఆరోగ్యకరమైన, సమదృష్టికల్గిన ఆధునికమైన భావాలు. అందరి మన్ననలకూ పాత్రులయ్యారు. వారి వుపన్యాసం వివరంగా మరువారం యిస్తాము. శ్రీ జగన్నాధరాజా వారి స్వీయ కవితా పఠనంతో సభ ముగిసింది.

తిక్కన జయంతికి రావలి శ్రీ తుంగరాయ శర్మగారు అధ్యక్షత వహించారు. 'తిక్కన ప్రకృతి వర్ణనలు' అని చిన్న సబ్జెక్టును చూజ్ చేసుకున్నారు.గానీ ఎందువల్లనో అంత ఇంప్రెసివ్‌గా చెప్పలేకపోయారనేది పలువురి భావన. శ్రీశ్రీ దాదాపు గంటసేపు తన వివిధ కవితలను చదివారు; తొలికవితలు, మలికవితలు, మహాప్రస్థాన కవితలు, 'రూన్ కవితలు, తన ఆంగ్లకవితలు– ఇట్లా నానారకాలవి బాహాగా చదివి విన్పించారు. అనంతరం తిక్కవరపు రామరెడ్డిగారు ముగ్గురికీనమస్కారాలను అందించారు.

మొత్తంమీద కవిత్రయ జయంతులు జయప్రదంగానే ముగిసాయి

—

పంచాంగం

ఫాల్గుణమాసము

మార్చి 8 తేది మొదలు ఏప్రెల్ 6 తేది వరకు ఫాల్గుణమాసము.

వృష్టవర్షారిష్టం

ఇందు మేఘచలనం, ఎక్కువ వర్షించునట్లు యుండునేకాని వర్షించదు. క్రమముగ ఎండ అధికమగుచుండును. అన్ని ధాన్యములు సమృద్ధిగ యుండును, ధాన్యాదుల ధర నిలకడ కలుగును. మాసాంతమున నువ్వులు మొదలు ధాన్యాదులు కొంచెం ధర పెరుగును.

ముహూర్తం

మార్చి 9 తేది ముహూర్తదినం.

మార్చి తిథులు

7 శని అమావాస్య రా 11-11 గం
8 ఆది ఫాల్గుణ శుద్ధ పాడ్యమి- రా 9-06 గం. వ.
9 సోమ విదియ రా 7-20 గం. వ.
10 మంగళ తదియ సా 6-59 గం. వ
11 బుధ చవితి సా 5-06 గం. వ.
12 గురు పంచమి సా 4-45 గం. వ.
13 శుక్ర షష్టి సా 4-50 గం. వ.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.



Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170, Thipparajuvari Street, Nellore. (A. P.)